ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5

అనంతపురం
జిల్లా వార్తలు
గురువారం 9 మే 2024

ఫ్లాప్.. పాలిసెట్

7,819 మందికి 6,759 మంది అర్హత

- డిప్లొమాకు ఐదేళ్లలో తగ్గిన ఆదరణ
- ర్యాంకులు సాధించినా.. లక్ష్యం వేరే..
- వైసీపీ పాలనలో ఉద్యోగాలు కరువు

అనంతపురం సెంట్రల్, మే 8: పాలిసెట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. జిల్లాలో కేవలం 7,819 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 6,759 మంది అర్హత సాధించారు. జిల్లాలో వందలోపు ర్యాంకులు ఇద్దరికి మాత్రమే వచ్చాయి. వీరు కూడా ఐఐటీకి సిద్ధమవుతున్నారు. ప్రత్యేకించి పాలిటెక్నిక్ చదవాలన్న ధ్యేయంతో ఉన్న ఏ ఒక్కరికీ వెయ్యి లోపు ర్యాంకు రాలేదని సమాచారం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదనేందుకు ఇదే నిదర్శనమని విద్యావేత్తలు అంటున్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా పూర్తిచేస్తే చిన్న, చిన్న ఉద్యోగాలు తప్పకుండా వస్తాయన్న నమ్మకం ఉండేది. పాలిటెక్నిక్ కోర్సులకు పోటీపడేవారు. కానీ ఐదేళ్లుగా సీన్ రివర్స్ అయింది. పాలిటెక్నిక్ కోర్సులు పూర్తిచేసినా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడం లేదు. కోర్సు పట్ల విద్యార్థులు నిరాసక్తత చూపుతున్నారు. ఈ ప్రభావం ఈ ఏడాది పాలిసెట్-2024పై స్పష్టంగా కనిపించింది.


షణ్ముఖ శర్మకు స్వీటు


రోహిత్ సాయి వర్మకు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

బాలికలదే పైచేయి

పాలిసెట్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. మొత్తం 3,191 మంది బాలికలకుగాను 2,827 మంది, 4,628 మంది బాలురకుగాను 3,932 మంది అర్హత సాధించారు. బాలికలు 88.59 శాతం, బాలురు 84.96 శాతం అర్హత సాధించారు. రాష్ట్రస్థాయిలో షణ్ముక శర్మ 51, రోహిత్ సాయి వర్మ 59, సాహితి 160 ర్యాంకు సాధించి, జిల్లా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. మొత్తం విద్యార్థుల అర్హత శాతం 86.44 కాగా, రాష్ట్రంలో జిల్లా 18వ స్థానంలో నిలించింది.


సాహితి, 160వ ర్యాంకర్

ఐఐటీ బాంబేలో చదవాలి..

జేఈఈ మెయిన్స్‌లో మంచి ర్యాంక్ సాధించి, ఐఐటీ బాంబేలో ఈసీఈ చదవాలని టార్గెట్ పెట్టుకున్నాను. అమ్మ స్వరూప రాణి ప్రభుత్వ ఉపాధ్యాయిని. నాన్న సురేష్ శర్మ ప్రైవేట్ సంస్థలో సీనియర్ ఎలక్ట్రీషియన్. మా నాన్న అమ్మను చదివించి ప్రభుత్వ ఉపాధ్యాయనిగా చేశారు. ఆయన స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ శాఖలో పనిచేయాలని నిర్ణయించుకున్నాను.

\- షణ్ముఖ శర్మ, 51 ర్యాంకు

సివిల్స్ సాధించడమే లక్ష్యం..

ఐఐటీలో ఇంజనీరింగ్ పూర్తిచేసి సివిల్స్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. మాది అనంతపురం. అమ్మ సంధ్యారాణి గృహిణి. నాన్న సుదర్శన్ రాజు డీఆర్‌డీఏలో ఏపీఎంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ అధికారిగా నేను ప్రజలకు మెరుగైన సేవ చేయాలన్నది మా అమ్మ, నాన్న ఆకాంక్ష. వారి కలలను నిజం చేస్తాను. పదో తరగతిలో 592 మార్కులు సాధించాను. పాలిసెట్ 59వ ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉంది.

\- రోహిత్ సాయి వర్మ, 59వ ర్యాంకు

ఐదేళ్ల నుంచి ఒంటిమిద్దె వద్ద పొలంలో తుప్పుపట్టిన కాలువ పైపులు, యంత్రాలు



- భూనిర్వాసితులకు అందని పరిహారం
- అటకెక్కిన దుర్గం సమగ్ర తాగునీటి పథకం
- నేడు కళ్యాణదుర్గానికి సీఎం జగన్..!



మాట ఇచ్చారు.. మడమ తిప్పారు..!

హామీకి పరిమితమైన బీటీపీ కాలువ.. 114 చెరువులకు కృష్ణా జలాలు ఉత్తిదే..


కాలువ తవ్వి మట్టిని పొలంలో దిబ్బలుగా వేసిన దృశ్యం

కరువు నేలకు సాగునీరు జీవం పోస్తుంది. వ్యవసాయమే జీవనాధారమైన చోట రైతులు మొదట ఆశించేది నీటినే. కాలువ నీటితో పొలాలను పచ్చగా మార్చేందుకు చెమటోడుస్తారు. నీరే లేకుంటే కుదేలైపోతారు. ఎప్పుడు కురుస్తుందో తెలియని వానకోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసి.. అలసిపోవడం ఇక్కడి ప్రజలకు అలవాటైంది. 'మా బతుకులు ఇంతేనా..?' అని ఆవేదన పడే సమయంలో.. 'మారుస్తాం.. నీరిస్తాం..' అని ఎవరు చెప్పినా విశ్వసిస్తారు. ఆశపడి.. ఆదరిస్తారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇలాంటి హామీనే ఇచ్చారు. జీడిపల్లి నుంచి భైరవాన్ తిప్ప ప్రాజెక్టుకు కాలువ తవ్వించి.. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల పరిధిలో 114 చెరువులకు నీరిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. హామీ నెరవేరలేదు. రైతుల బతుకులు మారలేదు. ఈ ఒక్కటే కాదు.. ఇంకా చాలా హామీలు గాలిలో కలిసిపోయాయి.

\- కళ్యాణదుర్గం

బీటీపీ కాలువ నత్తనడక

భైరవాన్ తిప్ప ప్రాజెక్టుకు నీరు చేరాలంటే.. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గం మీదుగా కాలువ తవ్వాలి. ఈ కాలువ పూర్తి అయితే 114 చెరువులకు నీరు అందుతుంది. ఈ పనులు చేస్తామని 2014, 2019 ఎన్నికల సమయంలో జగన్ హామీ ఇచ్చారు. తాజాగా అదే హామీ ఇచ్చేందుకు మరోమారు కళ్యాణదుర్గానికి వస్తున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలలో ఎప్పుడు సభలు జరిగినా సాగునీటిపై జగన్ హామీలు ఇస్తుంటారు. కానీ అమలు గురించి పట్టించుకోవడం లేదు. ఐదేళ్ల కాలంలో కేవలం 5 కి.మీ. మాత్రమే పనులు చేశారు. బీటీపీ కాలువ పనుల కోసం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 1406 ఎకరాల భూమిని సేకరించారు. ఇప్పటి వరకూ 289 ఎకరాలకు మాత్రమే పరిహారం ఇచ్చారు. ఇంకా 629 ఎకరాలకు పరిహారం ఇవ్వాల్సి ఉంది. పనులు ఆగిపోవడంతో బీటీపీ ప్రాజెక్టు కోసం ఉపయోగించాల్సిన యంత్రాలన్నీ తుప్పుపట్టిపోతున్నాయి. కళ్యాణదుర్గం పరిధిలోని ఒంటిమిద్దె గ్రామం వద్ద ఒక పొలంలో వీటిని పడేశారు.

పరిహారం ఇవ్వలేదు..

నాకున్న ఐదు ఎకరాలలో ఒకటిన్నర ఎకరా వరకు కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కోసం ఇచ్చాను. నాలుగేళ్లు కావస్తున్నా ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. పైగా కాలువ తవ్వి.. మట్టిని పొలంలో దిబ్బలుగా పడేశారు. దీంతో పంట సాగుచేసుకోలేక పోతున్నాం. అప్పులు చేసి ఎకరా విస్తీర్ణంలో మట్టి దిబ్బలను తొలగించి పంట సాగుకు ప్రయత్నిస్తున్నాం.



\- షరీఫ్, అపిలేపల్లి, కుందుర్పి మండలం


కుందుర్పి బ్రాంచ్ కెనాల్

ఎకరం భూమి ఇచ్చాం..

నాకున్న ఐదు ఎకరాలలో ఒక ఎకరం కాలువ కోసం ఇచ్చాం. నాలుగేళ్లయినా పరిహారం ఇవ్వలేదు. ఎప్పుడిస్తారో అధికారులు స్పష్టంగా చెప్పడం లేదు. ఎన్నిసార్లు ఆందోళన చేసినా, అర్జీలు ఇచ్చినా ఫలితం లేదు.



\- రామాంజనేయులు, అపిలేపల్లి, కుందుర్పి మండలం

ఉష్ణోగ్రతలు
గరిష్ఠం కనిష్ఠం | 40.0 26.0

ఇదీ పథకం..

హంద్రీ-నీవా పథకంలో భాగంగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి 3.70 టీఎంసీలను ఎత్తిపోసి, అందులో 1.7 టీఎంసీలను కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు తరలించాలి. మిగిలిన రెండు టీఎంసీలను భైరవాన్‌తిప్పకు తరలించాలి. తద్వారా బీటీపీ కింద 22,300 ఎకరాలకు నీరు అందించాలి. జీడిపల్లి నుంచి బీటీపీ ప్రాజెక్టు వరకు 32.625 కి.మీ. పొడవున ఒక కాలువ, కుందుర్పి వరకు 32.250 కి.మీ. పొడవున మరో కాలువ తవ్వాలి. ఈ పనులు పూర్తయితే బెళుగుప్ప, కళ్యాణదుర్గం, కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం గుమ్మఘట్ట మండలాల్లోని గ్రామాలకు నీరు అందుతుంది. సాగు, తాగునీటి కష్టం తీరుతుంది. భూగర్భ జలాలు సైతం పెరుగుతాయి.

పరిహారం ఏదీ..?

కుందుర్పి బ్రాంచ్ కాలువ నిర్మాణానికి భూములను సేకరించారు. కానీ రైతులకు పరిహారం ఇవ్వలేదు. సీఎం జగన్ కళ్యాణదుర్గంలో పర్యటించినప్పుడల్లా పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ పైసా ఇవ్వలేదని బాధిత రైతులు వాపోతున్నారు. కుందుర్పి మండల పరిధిలోని ఎనుములదొడ్డి, కరిగానపల్లి రైతులకు పరిహారం అందించారు. అపిలేపల్లి, బెస్తరపల్లి, కుందుర్పి రైతులకు పరిహారం ఇవ్వలేదు. కాలువ కోసం తవ్విన మట్టి పొలాల్లోకి వేయడంతో సాగుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఐదేళ్ల నుంచి పరిహారం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేసినా ఫలితం లేకపోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులకు పరిహారం మంజూరు చేయడానికి అనుమతి లేదు. హంద్రీనీవా ప్రాజెక్టు అధికారులు మాత్రమే పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ వారుకూడా మాటలే పరిమితమయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మంచినీటి ట్యాంకు నిర్మాణానికి తవ్విన పునాదుల వద్ద సేదతీరుతున్న ఆవులు

తాగునీటికి నిరీక్షణ

కళ్యాణదుర్గం పట్టణానికి సమగ్ర తాగునీటిని అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన ప్రత్యేక పథకం పునాదులు దాటలేదు. మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసి, 24 గంటలు నీటిని సరఫరా చేయడానిని ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) సహకారంలో రూ.139 కోట్లతో ఈ పథకాన్ని చేపట్టారు. 2020లో నాటి పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మంత్రి ఉషశ్రీ చరణ్ కన్నేపల్లి రోడ్డులోని సచివాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తరువాత రెండేళ్లకు ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టారు. శంకుస్థాపన చేసిన చోట, కళ్యాణదుర్గం గ్రామీణ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఉద్యానవనంలో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభించి వదిలేశారు. మొత్తం 5 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఆరు ట్యాంకర్లు నిర్మించాల్సి ఉండగా.. రెండింటికి మాత్రమే పునాదులు వేశారు. కానీ నిధులు మంజూరు కాకపోవడంతో వాటిని కూడా వదిలేశారు. పార్వతీ నగర్ కాలనీలోని పలు వీధుల్లో మొదటి విడత పైపులు వేశారు. ఆ తరువాత వదిలేశారు.

ముళ్లకంపలతో నిండిపోయిన కుందుర్పి బ్రాంచ్ కెనాల్



నేడు కళ్యాణదుర్గానికి సీఎం జగన్

ఎన్నికల ప్రచారం కోసం సీఎం జగన్ గురువారం కళ్యాణదుర్గానికి వస్తున్నారు. పట్టణంలోని కొల్లాపురమ్మ ఆలయం నుంచి వాల్మీకి సర్కిల్ వరకు ఆయన రోడ్‌షో నిర్వహిస్తారు. కస్తూర్బా పాఠశాల వద్ద అధికారులు హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు.

ఏపీ ఈసెట్‌కు 36,369 మంది హాజరు


పరీక్షాకేంద్రాన్ని పరిశీలిస్తున్న సెట్ చైర్మన్ శ్రీనివాసరావు

అనంతపురం సెంట్రల్, మే 8: బీటెక్ ద్వితీయ సంవత్సరం ప్రవేశాల కోసం పాలిటెక్నికల్ డిప్లొమా విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ఏపీ ఈసెట్-2024 పరీక్షలకు 36,369 మంది హాజరయ్యారని సెట్ నిర్వాహక కమిటీ చైర్మెన్, అనంతపురం జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, కన్వీనర్ భానుమూర్తి తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 37, 767 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని, 96.30 శాతం మంది హాజరయ్యారని తెలిపారు. అనంతపురంలోని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల తదితర కేంద్రాలను వారు పరిశీలించారు.

27 మండలాల్లో వర్షం

అనంతపురం అర్బన్, మే 8 : జిల్లాలోని 27 మండలాల్లో మంగళవారం రాత్రి వర్షం కురిసింది. అత్యధికంగా గుత్తిలో 47.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. బ్రహ్మసముద్రం 42.2, యాడికి 40.0, ఆత్మకూరు 30.0, శెట్టూరు 28.4, వజ్రకరూరు 24.2, పామిడి 22.2, రాప్తాడు 18.2, కూడేరు 17.2, అనంతపురం 16.8, తాడిపత్రి 16.4, శింగనమల 16.2, నార్పల, బుక్కరాయసముద్రం 14.2, గుమ్మగట్ట 13.8, పెద్దపప్పూరు 12.4 మి.మీల వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో 11.2 మి.మీలోపు వర్షపాతం నమోదైంది.

వైసీపీకి ఓటమి భయం

- సహనం కోల్పోతున్న అభ్యర్థులు
- దాడులు.. బెదిరింపులతో కవ్వింపు చర్యలు
- హింసను ప్రేరేపించి.. లబ్ధి పొందాలని వ్యూహం
- వేటు పడుతున్నా.. మారని పోలీసు యంత్రాంగం
- పరిణామాలను నిశితంగా గమనిస్తున్న ఈసీ

(ఆంధ్రజ్యోతి, అనంతపురం): వైసీపీకి ఓటమి భయం పట్టుకుందా..? కూటమికే అధికారమిస్తున్నారని ప్రజల నాడి పసిగట్టేశారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఓ వైపు ఆ పార్టీ మేనిఫెస్టో నింపిన అసంతృప్తి, మరోవైపు ఆ పార్టీ అధినేత జగన్ స్వరంలో మార్పు, ఇంకోవైపు బీజేపీ అగ్రనేతలు.. అందులోనూ ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విరుచుకుపడుతుండటంతో వైసీపీ అభ్యర్థులకు గుబులు పట్టుకుంది. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ పెద్దలు ప్రజల్లో చైతన్యం నింపారు. బీజేపీ అగ్రనేతలు జగన్ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించిన తరువాత సీఎం జగన్ మాటల్లో బేలతనం స్పష్టంగా కనిపిస్తోంది.

కుట్రలు.. కుతంత్రాలు..

సార్వత్రిక ఎన్నికలు సక్రమంగా జరుగుతాయో లేదోనని, నమ్మకం రోజురోజుకి సన్నగిల్లుతోందని జగన్ వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడగానే వైసీపీలో నైరాశ్యం ఆలుముకుంది. పార్టీ అధినాయకత్వం నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చాయోగాని.. ఎన్నికల్లో అలజడులు, అరాచకాలకు ఆ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా దాడులకు తెగబడుతున్నారు. జిల్లాలోనూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, బెదిరింపులు, రాళ్ల దాడులు ప్రారంభించారు. కూటమి అభ్యర్థులు, శ్రేణులను కేసుల్లో ఇరికించేందుకు కుట్ర చేస్తున్నారు. కూటమి అభ్యర్థులు ప్రచారాలు చేసే చోట అంతు చూస్తాం.. ఊరు విడిపిస్తాం, ఎన్నికలు అయిపోగానే ఒక్కొక్కడి కథ చెప్తాం అని దూషణలు, బెదిరింపులకు దిగుతున్నారు. మీసం మెలేస్తూ.. తొడలు కొడుతూ రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఓటమి భయంతోనే కూటమి అభ్యర్థులను ఇబ్బంది పెట్టాలని వ్యూహం పన్నినట్లు కనిపిస్తోంది.


బి.యాలేరులో తోపుదుర్తి..

హింసను ప్రేరేపించేలా..

ఓటమి భయంతో వైసీపీ అభ్యర్థులు సహనాన్ని కోల్పోతున్నారు. కూటమి అభ్యర్థులు, శ్రేణులు, ఓటర్లపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. హింసను ప్రేరేపించేలా వైసీపీ అభ్యర్థులు వ్యాఖ్యానిస్తున్నారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చొరవ చూపాల్సిన అధికార పార్టీ అభ్యర్థులు.. ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, బెదిరింపులకు దిగడం సరికాదని జనం అంటున్నారు. వైసీపీ అభ్యర్థుల తీరు చూస్తే.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందా అన్న అనుమానం కలుగుతోందని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఎలక్షన్లో అతిపడిన నా కొడుకులెవరైనా సరే.. ఎలక్షన్ల తరువాత ఒక్కొక్కని కథ చెప్తా' అని ఉరవకొండ అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి రాంపురంలో బెదిరించారు. 'మళ్లీ అధికారంలోకి వస్తే ఒక్కొక్క నా కొడుకుని ఊరు విడిపిస్తాం. నా వెంట్రుక కూడా పీకలేరు' అని రాప్తాడు ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి బి.యాలేరులో బెదిరింపులకు దిగారు. 'పిచ్చిరెడ్డి కొట్టాలలో ఎంపీటీసీనే ఎత్తుకొచ్చాం. మీరెంత..?' అంటూ ఊగిపోయారు. ఓటర్ల ఎదుట.. బహిరంగంగా అధికార పార్టీ అభ్యర్థులు ఈ స్థాయికి దిగజారి వ్యాఖ్యలు చేయడం ఏమిటని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


మీసాలు మెలేస్తున్న వైసీపీ కార్యకర్త

బరితెగిస్తున్నారు..

కనగానపల్లి మండలం రాంపురంలో టీడీపీ కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి పరిటాల సునీత ప్రచారానికి వెళితే.. స్థానిక వైసీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వారు. మీసాలు మెలేసి తొడలు కొట్టి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు నిలువరించే ప్రయత్నం చేస్తే వారికే ఎదురుతిరిగారు. అంతకు కొన్నిరోజుల ముందు తోపుదుర్తి రాజారెడ్డి అర్ధరాత్రి అరాచకానికి తెరలేపారు. రామగిరి మండలం పీఆర్ కొట్టాలకు చెందిన మాదాపురం ఎంపీటీసీ ఉదంతం, ఆత్మకూరు మండలం తోపుదుర్తిలో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులు.. చంపేస్తామని బెదిరింపులు.. అరాచకానికి పరాకాష్ట. రాప్తాడు నియోజకవర్గంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి.


ఓ కంట కనిపెడుతున్న ఈసీ

వైసీపీతో అంటకాగుతున్న కొందరు పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. డీఐజీ అమ్మిరెడ్డి, అనంతపురం అర్బన్ డీఎస్పీ వీరరాఘవరెడ్డి సహా పలువురిపై చర్యలు తీసుకుంది. దీంతో పోలీసుల వ్యవహారశైలిలో మార్పు వస్తుందని అందరూ భావించారు. కానీ కొందరు పోలీసు అధికారుల తీరులో మార్పు కనిపించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. హింసను ప్రేరేపించేలా వ్యవహరిస్తున్న వైసీపీ అభ్యర్థులు, శ్రేణులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో పోలీసుల వ్యవహారశైలిని ఎన్నికల కమిషన్ నిశితంగా గమనిస్తోందని సమాచారం. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసుల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఈ క్రమంలో పద్ధతి తప్పే మరికొందరిపై వేటు తప్పదని అంటున్నారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని టీడీపీ కూటమి అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని అవుతారని, ఏపీ సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన ఆంధ్రజ్యోతితో బుధవారం మాట్లాడారు.


అంబికా లక్ష్మీనారాయణ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

● **ప్రచారంలో ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది..?**

అంబికా: జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి రోజూ ప్రచారంలో పాల్గొంటున్నాను. ఏ నియోజకవర్గానికి వెళ్లినా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వారి ఆదరణ చూస్తుంటే ఎమ్మెల్యే అభ్యర్థులతోపాటు నా గెలుపు నల్లేరుమీద నడకనే అనిపిస్తోంది.

● **మీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైంది...?**

అంబికా: 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా హిందూపురం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయాను. ప్రజా సేవకు గెలుపు ముఖ్యం కాదని భావించి రాజకీయాల్లో ఉంటూనే అంబికా ఫౌండేషన్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని సంపాదించాను. టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవ చేస్తూ, పార్టీ ఆదేశాల మేరకు కడప, ఆదోని తదితర నియోజకవర్గాల పరిశీలకుడిగా పనిచేశాను. పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. అందుకే నాకు అనంతపురం ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు.

● **అంబికా ఫౌండేషన్ ద్వారా ఎలాంటి సేవలు అందించారు?**

అంబికా: గాంధీ జయంతిని పురస్కరించుకుని 2009 అక్టోబరు 2న అంబికా ఫౌండేషన్ ట్రస్టును ప్రారంభించాము. అప్పటి నుంచి నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. బెంగుళూరు, పుట్టపర్తి, బత్తలపల్లి ఆర్డీటీ తదితర ఆస్పత్రులకు రెండు వేల మందికిపైగా రోగులను ఉచితంగా అంబులెన్స్‌ల్లో తరలించాము. బెంగళూరు ఎంఎస్ రామయ్య ఆస్పత్రి సౌజన్యంతో అనేక వైద్య శిబిరాలు నిర్వహించాము. ఉచిత వైద్యసేవలు, ఔషధాలు అందించాము. ఉచితంగా ఆపరేషన్లు చేయించాము. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశాం. గ్రామీణ యువతకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించాం. జాబ్ మేళాలు నిర్వహించి, 1650 మందికిపైగా నిరుద్యోగులకు బ్యాంకింగ్, పారిశ్రామిక రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాము. హిందూపురంలో ఏటా వేసవిలో ఉచితంగా తాగునీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తున్నాం. సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ, బహుమతులను అందిస్తున్నాం. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి వేలాదిమందికి రక్తదానం చేయించాం.

● **మిమ్మల్ని గెలిపిస్తే ప్రజలకు ఏం చేస్తారు..?**

అంబికా: ఎంపీగా నాకు ఒక్క అవకాశం ఇస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుకు కృషి చేస్తాను. యువతకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాను. కరువు జిల్లాకు కేంద్ర నుంచి అత్యధికంగా నిధులు తెచ్చేందుకు చొరవ చూపిస్తాను. కేంద్ర ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరవేస్తాను. అనంతపురం నగరాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తాం. అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయిస్తాం. కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలను ఏర్పాటు చేయిస్తాం. కొత్త రైల్వే లైన్లు, అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాను. రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయిస్తాను. జిల్లాలో తాగు, సాగు నీరు వనరులను అభివృద్ధి చేయిస్తాను. అనంతపురంలోని డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి తరలించేలా చూస్తాం. సెంట్రల్ యూనివర్శిటీ పనులను పూర్తి చేయిస్తాం.

\- అనంతపురం అర్బన్

ఓటుకు రూ.2 వేలు

పంపిణీ ప్రారంభించిన వైసీపీ

మంత్రి పెద్దిరెడ్డి టీం పర్యవేక్షణ..?

కళ్యాణదుర్గం, మే 8: పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసీపీ డబ్బు పంపిణీని ప్రారంభించింది. ఓటుకు రూ.2 వేల ప్రకారం బుధవారం పంచినట్లు తెలిసింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరవర్గం నియోజకవర్గంలో తిష్టవేసి.. డబ్బు పంపిణీ వ్యవహారాలను చూస్తోందని ప్రచారం జరుగుతోంది. గ్రామాల్లో ముఖ్యమైన నాయకులకు డబ్బులు చేరవేసి.. అక్కడి నుంచి పంచాయతీల వారీగా డబ్బులు చేరవేస్తున్నట్లు సమాచారం. గ్రామ పంచాయతీ పరిధిలో వలంటీర్లను దగ్గర పెట్టుకుని.. వైసీపీ సానుభూతిపరుల ఇళ్లకు వెళ్లి రూ.2 వేలు ఇచ్చారని తెలిసింది. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల పరిధిలో ఇప్పటికే 80 శాతం వరకు డబ్బుల పంపిణీ ముగించారని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కొన్ని మండలాల్లో పగటి పూట, మరికొన్ని మండలాల్లో రాత్రి పూట డబ్బులు పంపిణీ చేశారని తెలిసింది. మంత్రి పెద్దిరెడ్డి అనుచరవర్గం నియోజకవర్గం మొత్తం కలియతిరిగి.. వైసీపీ అసమ్మతి నాయకులను బుజ్జగించి, వారికి కూడా డబ్బు ఎరవేస్తోందని విశ్వసనీయ సమాచారం. శెట్టూరు, కుందుర్పి మండలాల పరిధిలో కొన్ని గ్రామాల్లో డబ్బులను నిరాకరించారని తెలిసింది. 'మీరు ఏం అభివృద్ధి చేశారు..? మాకు డబ్బులు వద్దు. మీకు ఓటు వేయం' అని ముఖానే చెప్పినట్లు తెలిసింది. కంబదూరులో పట్టపగలు డబ్బులు పంపిణీ చేస్తున్నారని, పోలీసులకు సమాచారం చేరవేసినా పట్టించుకోలేదని కొందరు విమర్శించారు. నియోజకవర్గ కేంద్ర పరిధిలో మాత్రం ఇంకా డబ్బు పంపిణీ ప్రారంభం కాలేదు. ఇక్కడ వైసీపీ నాయకులు రహస్యంగా టీడీపీ సానుభూతిపరులను కలిసి.. తమకే ఓటు వేయాలని బెదిరిస్తున్నట్లు తెలిసింది. నియోజకవర్గంలోకి కొత్త వ్యక్తుల సంచారంతో రాజకీయం వేడెక్కింది. ఓటమి భయంతోనే వైసీపీ డబ్బుల పంపిణీకి తెరలేపిందని టీడీపీ నాయకులు విమర్శించారు.



వినూత్న తనిఖీ..!


జూనియర్ కళాశాల మైదానంలో పోలీసు వాహనాన్ని తనిఖీ చేయిస్తున్న అసిస్టెంట్ కలెక్టరు వినూత్న



ఎప్పుడూ పోలీసులే వాహనాలను తనిఖీ చేయాలా..? ఏం.. వారి వాహనాలను మాత్రం తనిఖీ చేయకూడదా..? ఎన్నికల నేపథ్యంలో అనంతపురం నగరంలో పోలీసు వాహనాలను అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆధ్వర్యంలో అధికారులు బుధవారం తనిఖీ చేశారు. అధికార పార్టీ అభ్యర్థుల తరఫున కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది ఓట్ల కొనుగోలుకు పూనుకోవడం గురించి ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు వస్తున్నాయి. ఓటుకు రూ.3 వేలు ఇస్తామని పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్‌లో ఈ వ్యవహారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో అనంతపురం నగరంలోని జూనియర్ కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఉన్న పోలీసు వాహనాలను అసిస్టెంట్ కలెక్టర్ తనిఖీ చేయించారు. మైదానంలో ఉన్న వాహనాల గురించి ఆమె ఆరాతీశారు. పోలీసు వాహనాల్లో ఏమున్నాయోనని ఆమె స్వయంగా పరిశీలించారు. పోలీసులు కూడా అప్రమత్తంగా వ్యవహరించారు. ఓటు హక్కు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించారు. డ్వామా కార్యాలయం వద్ద అంతర్ జిల్లా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసీపీ నాయకులు.. సచివాలయ ఉద్యోగులకు డబ్బు ఎరవేస్తూ కనిపించారు.

\-అనంతపురం టౌన్

పోలింగ్ రోజు మాక్ పోల్



అనంతపురం అర్బన్: పోలింగ్ రోజున అసలైన పోలింగ్ ప్రారంభం కావడానికి 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహిస్తారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో 50 ఓట్లను వేయడం ద్వారా నోటాతో సహా పోటీలోని ప్రతి అభ్యర్థికి నమోదైన ఓట్లను నిర్ధారిస్తారు. కంట్రోల్ యూనిట్ ఎలక్ట్రానిక్ ఫలితాలు, వీవీ ప్యాట్ స్లిప్‌ల కౌంట్‌ను ఏజెంట్ల సమక్షంలోనే లెక్కించి చూపిస్తారు. మాక్ పోలింగ్ విజయవంతంగా నిర్వహించినట్లు సర్టిఫికెట్‌ను ప్రిసైడింగ్ ఆఫీసర్ రిపోర్టులో పొందుపరుస్తారు. మాక్ పోల్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఆ డేటాను క్లియర్ చేసేందుకు కంట్రోల్ యూనిట్(సీయు)లోని క్లియర్ బటన్‌ను నొక్కుతారు. మాక్ పోల్ ఓట్లను తొలగించిన తర్వాత సీయూలో ఓట్లు నమోదు కాలేదన్న విషయాన్ని అక్కడి పోలింగ్ ఏజెంట్లకు ప్రదర్శించి చూపుతారు. ప్రిసైడింగ్ అధికారి అన్ని మాక్ పోల్ స్లిప్‌లను వీవీ ప్యాట్ స్లిప్ కంపార్టుమెంట్ నుంచి బయటకు తీసి వాటిని మాక్ పోల్ స్లిప్ అని స్టాంప్ వేస్తారు. అసలైన పోలింగ్ ప్రారంభానికి ముందు ప్రత్యేకంగా సీలు వేసిన నలుపు కవర్‌లో మాక్ పోల్ స్లిప్‌లను ఉంచి పోలింగ్ ఏజెంట్లకు చూపుతారు. మాక్ పోల్ తర్వాత పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లకు సీలు వేస్తారు. అసలు పోల్ ప్రారంభించే ముందు సీళ్లపై పోలింగ్ ఏజెంట్ల సంతకం తీసుకుంటారు.

మా ఓటు మాటేమిటి సార్..?

ఎన్నికల విధుల్లో వీడియోగ్రాఫర్లు



ముదిగుబ్బ: ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ నేతలపై ఎన్నికల సంఘం నిఘా వేసింది. అధికారులు వీడియోగ్రాఫర్లతో ఎన్నికల ప్రచార శైలిపై వీడియోలు తీయిస్తున్నారు. ఎన్నికల అధికారుల వెంట ఉండే వీడియోగ్రాఫర్లు ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం ఉందా...? నియోజకవర్గానికి పలువురు వీడియోగ్రాఫర్లను ఎన్నికల అధికారులు పనిలో ఉంచుకున్నారు. వారంతా ఓటు హక్కు వదులుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల కమిషన్ ఈసారి జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు అవకాశం కల్పించింది. తమకు కూడా ఆ కోటాలో పోస్టల్ బ్యాలెట్ వేసుకోవచ్చు కదా అని ఆశించారు. ఐడీ కార్డులు జారీ చేయకపోవడంతో ఈసారి కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నామని వీడియోగ్రాఫర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఊదరగొట్టే అధికారులు తమ వెంట ఉండే సిబ్బంది, పనిలో ఉన్నవారందరితో ఓటు వేయిస్తారో... లేదో ?

లాగేసి.. దోచేస్తున్నారు..!



ఈ చిత్రంలో కనిపిస్తున్న వాటర్ ప్లాంట్ అనంతపురం రూరల్ మండలం ఆలమూరు గ్రామంలోనిది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. బిందె రూ.2లతో సురక్షిత మంచినీటి సరఫరా చేస్తూ గ్రామస్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చాక స్థానిక వైసీపీ నాయకులు ప్లాంట్ లాగేసుకున్నారు. రంగులు, బొమ్మలు మార్చేశారు. బిందె రూ.5తో విక్రయిస్తూ గ్రామస్థుల సొమ్మును దోచేస్తున్నారు. ఈ విధంగా నియోజకవర్గంలో ఇలాంటి వాటర్ ప్లాంట్లు చాలానే ఉన్నాయి. వీటి కోసం మొదట్లో వైసీపీ నాయకులు నానా రాద్ధాంతం చేసి లాగేసుకున్నారంటే అతిశయోక్తి కాదు.

- అనంతపురంరూరల్

జన కేతనం
ఆంధ్రజ్యోతి

మెగా డీఎస్సీ విడుదల చేయాలి..



ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ చేసేలా మెగా డీఎస్సీని విడుదల చేస్తే నాలాంటి వారందరికీ ఉద్యోగాలు లభిస్తాయి. పీజీ, బీఈడీ, టీటీసీ పూర్తిచేసినా ఉద్యోగాల్లేవు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది కొలువులు ఖాళీఉన్నా ప్రభుత్వం వాటిని భర్తీచేయడం లేదు. ప్రతి ఏటా జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తామని హామీనిచ్చి చేతులెత్తేశారు. ప్రైవేట్ రంగాల్లోనూ ఉద్యోగాల్లేవు. వచ్చే ప్రభుత్వమైనా సకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి.

-రంగస్వామి, పీజీ, బీఈడీ, టీటీసీ

ఉపాధి పనులకెళ్లి చదివిస్తున్నారు



మా తలిదండ్రులు ఉపాధి పనులకెళ్లి నన్ను చదివిస్తున్నారు. నాలాగా పీజీ పూర్తిచేసి వేలాది మంది విద్యార్థులు ఏళ్లతరబడి పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్నారు. ప్రభుత్వ కొలువు వస్తుందని వందలాదిమంది విద్యార్థులు సొంతూరును వదిలేసి నగరంలోనే అద్దెగదుల్లో ఉంటూ చదువుకుంటున్నారు. అందులో చాలామంది మధ్యాహ్నం గుడిలో ప్రసాదం భుజిస్తూ కష్టపడి చదువుతున్నారు. అందుకు తగిన ప్రతిఫలంగా ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేసి త్వరగా ఖాళీలను భర్తీచేయాలి.

-కొల్లప్ప, పీజీ

ఫలితంలేకుండా పోతోంది..




ఉద్యోగం సాధించాలన్న తపనతో రేయింబవలు కష్టపడి చదువుతున్నా ఫలితం లేకుండా పోతోంది. వేలాది ఉద్యోగాలంటూ ప్రకటనలు చేసి పెండింగ్‌లో పెడుతున్నారు. ఏఒక్క ప్రభుత్వ శాఖలోకూడా పూర్తిస్థాయి ఉద్యోగులు లేరు. ఆయా ఖాళీలన్నీ భర్తీచేస్తే ప్రజలకు మెరుగైన సేవలందడమే కాకుండా ఉద్యోగాలు పొందినవారి కుటుంబాలన్నీ బాగుపడుతాయి.

-రాజకుల్లాయప్ప, డిగ్రీ

జాబ్ క్యాలెండర్‌పై సీఎం మోసం

వైసీపీ పాలనలో... ఉద్యోగాలు నిల్..!



ఏటా పెరుగుతున్న నిరుద్యోగులు

- నిరుద్యోగులుగా డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు
- జగన్ హామీ ఇచ్చి.. మాట తప్పారంటూ మండిపడుతున్న నిరుద్యోగులు

అనంతపురం సెంట్రల్: ప్రతి ఏటా జనవరికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని గత ఎన్నికల్లో హామీనిచ్చి గద్దెనెక్కిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో ఒక్క జాబ్ క్యాలెండర్‌నూ విడుదల చేయలేదు. ముఖ్యమంత్రి పదవి కోసం ఆయన.. తమను మోసం చేశాడని నిరుద్యోగ వర్గాలు మండిపడుతున్నాయి. అమ్మా.. అక్కా మీపిల్లలకు ఉద్యోగమిస్తా ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటే నమ్మి ఓట్లేశామని, అందుకు తమకు తగిన శాస్తి చేశారని నిరుద్యోగుల తల్లిదండ్రులు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు పోసి డిగ్రీలు, పీజీలు, పీహెచ్‌డీలు చదివించిన పిల్లలు ఉద్యోగాల్లేక ఇంటివద్ద ఖాళీగా ఉంటే ఆ బాధ వర్ణనాతీతంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు లేక, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు రాక తమ పిల్లలు మానసికంగా కృంగిపోతున్నారని వాపోతున్నారు. ఎస్కేయూ, జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో విద్యను పూర్తిచేసి ప్రతియేటా వేలాదిమంది విద్యార్థులు పట్టాలు పుచ్చుకుని సమాజంలోకి అడుగుపెడుతున్నారు. అయితే వారిలో పట్టుమని పదిశాతం మందికికూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడం లేదు. 2020-23వరకు నాలుగేళ్లలో దాదాపు 2,38,636మంది విద్యార్థులు ఉద్యోగ, ఉపాధిలేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం మాత్రం ప్రతి విద్యార్థి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని చిలకపలుకులు పలుకుతోందని నిరుద్యోగులు మండిపడుతున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే నిరుద్యోగాన్ని రూపుమాపడం ఎలా సాధ్యమౌతుందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. యువత మేలుకుని ఉద్యోగాలిచ్చే ప్రభుత్వాన్ని ఓటుతో ఎన్నుకోకపోతే భవిష్యత్తు అంధకారమౌతుందని హెచ్చరిస్తున్నారు.

ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదు

ప్రతి జనవరికి జాబ్‌క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలిస్తామని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం పదవిని పొందారు. అయితే ఐదేళ్లలో ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులను నడిరోడ్డున పడేశారు. ప్రభుత్వ కొలువులు భర్తీచేయాలని, ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదలచేయాలని ఐదేళ్లుగా నిరసనలు, ర్యాలీలు చేస్తున్నా సీఎంకు చెవికెక్కలేదు. అందుకే ఈ ఎన్నికల్లో నిరుద్యోగులే ఆయన్ను సీఎం పదవిని నుంచి డిస్మిస్ చేయబోతున్నారు.

-టీపీ రామన్న, విద్యార్థి నిరుద్యోగ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు

నిరుద్యోగులు పెరిగిపోయారు

ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగ శాతం పెరిగిపోయింది. ప్రభుత్వ శాఖల్లో ఒక్క ఖాళీపోస్టుకూడా భర్తీచేయలేదు. అదేవిధంగా పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పించే ఆలోచన జగన్‌కు లేదు. రానున్న కూటమి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 36వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుంది. అదేవిధంగా జిల్లాకొక పరిశ్రమను స్థాపించి ఆయా ప్రాంతాల్లోని విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది.

-లక్ష్మీనారాయణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

పెరుగుతున్న నిరుద్యోగం

వైసీపీ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం నిరుద్యోగ శాతం ప్రతి ఏడాదీ పెరుగుతూ పోతోందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. 2020వ సంవత్సరంలో 46,990 మంది, 2021లో 53,149 మంది, 2022లో 64,868 మంది, 2023లో 73629 మంది ఇలా ప్రతి సంవత్సరం నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోందని, ఈ పరిణామం భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేకుంటే మానసిక రుగ్మతులకు లోనై ఇతర మార్గాలవైపు వెళ్లేందుకు అలవాటుపడుతారని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా దేశంలోనే అత్యధిక యువత కల్గిన రాయలసీమ నిరుద్యోగ సీమగా మారుతుందని పేర్కొంటున్నారు.

మారుస్తానని మాడ్చేశాడు..

అమ్మా.. అక్కా... మీ బిడ్డలను నేనే చదివిస్తా.. ఉద్యోగాలు సైతం ఇప్పించి ప్రయోజకులుగా మారుస్తానని జగన్ అమాయక మొహం వేసుకుని చెప్పారని, సరే ఒకసారి చూద్దామని నమ్మి ఓట్లు వేసినందుకు మాకు జీవితాలే లేకుండా చేశారని నిరుద్యోగ విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వేలకు వేలు చెల్లించి చదివించినందుకు చదవుల పట్టాలు మాత్రమే వచ్చాయని, ఉద్యోగాలు రాలేదని వాపోతున్నారు. మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే ఇంటిల్లిపాది రోడ్డున పడాల్సిందేనని పేర్కొంటున్నారు. జగన్‌ను గద్దె దించకపోతే యవతకు భవిష్యత్తు ఉండదని హెచ్చరిస్తున్నారు.


పరిశ్రమలే ఏకైక మార్గం..

నిరుద్యోగాన్ని రూపుమాపే ఏకైక మార్గం పరిశ్రమలేనని, వాటిని తీసుకొచ్చే ఆలోచన, సత్తా జగన్‌కు లేదని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ పూర్తిచేసిన విద్యార్థుల కోసం ఈ ఐదేళ్లలో ఏఒక్క పరిశ్రమనైనా రాష్ట్రానికి తీసుకొచ్చిన పాపాన పోలేదని మండిపడుతున్నారు. జిల్లాకు ఒకకొత్త పరిశ్రమను స్థాపించివుంటే నిరుద్యోగశాతం గణనీయంగా తగ్గేదని చెబుతున్నారు.

పట్టాలు అందుకుని ఉద్యోగాల్లేని విద్యార్థుల వివరాలు..

కోర్సు	2019-20	2020-21	2021-22	2022-23	మొత్తం
డిగ్రీ	13,738	15,187	18,975	21,686	69,586
బీటెక్	24,653	27,911	33,942	38,577	12,5083
బీఫార్మసీ	2,431	2,753	32,49	3,584	12,017
పీజీ	3,962	4,637	5,753	6,368	20,720
పీహెచ్‌డీ	332	321	243	226	1,122
పాలిటెక్నిక్	1,980	2,418	2,628	3,082	10,107
మొత్తం	46,990	53,149	64,868	73,629	23,8636

వైసీపీలో నైరాశ్యం



- ద్వితీయ శ్రేణి నాయకులను పట్టించుకోలేదని ఆవేదన
- పోలింగ్ దగ్గరపడుతున్నా మందకొడిగానే ప్రచారం
- నగదు పంపిణీకి పక్క జిల్లా నాయకులు

హిందూపురం

ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతున్నా అధికార పార్టీ ప్రచారం ఇప్పటికీ మందకొడిగానే సాగుతోంది. ఒకవైపు హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ సతీమణి చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం పట్టణంలో ఓటర్లను కలిశారు. మరోవైపు బాలకృష్ణ ఇతర జిల్లాల్లో ప్రచారం చేస్తున్నా నామినేషన్ అనంతరం లేపాక్షి మండలంలో ప్రచారం నిర్వహించారు. పట్టణ, రూరల్ మండలంలో కూడా ఒక విడత ప్రచారం ముగించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇప్పటికీ ఒక మండలం కానీ, పట్టణంలో కానీ ప్రచారం పూర్తి చేసిన దాఖలాలు లేవు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలింగ్ దగ్గర పడుతున్నా పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఎప్పుడూ ఎన్నికల సమయంలో బీజీగా ఉండే నాయకులు ఇంటికే పరిమితమయ్యారంటే పరిస్థితి అర్థమవుతోంది.

మాట్లాడేవారేరీ..?

ద్వితీయ నాయకులు, కార్యకర్తల్లో మరింత నిరుత్సాహం నెలకొంది. పోలింగ్‌కి తక్కువ గడువు ఉండటంతో ఇప్పటికీ వారిని ముఖ్యనేతలు మాట్లాడకపోవడంతో మదనపడుతున్నారు. తమను ఇప్పటికీ ముఖ్యనేతలు వచ్చి ప్రచారం చేయమని కానీ, ఓటు అడుగమని కానీ చెప్పలేదని, ఇలా అయితే తాము ముందుకు ఎలా వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓటు అడగడానికి వెళితే కొన్ని హామీలు, మరికొన్ని తాయిళాలు, ఆశలు తీర్చడం సహజం. ముఖ్యనేతలు ద్వితీయ శ్రేణి నాయకులకు ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడంతో మాకెందుకులే అన్నట్లు కింద స్థాయి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కండువాలు మారుస్తున్నా చలనం లేదు..


రెండు నెలల క్రితం ఇదే వైసీపీ నాయకులు హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ నుంచి భారీ వలసలు ఉంటాయని, ఇక టీడీపీ పని అయిపోయిందని, పెద్దిరెడ్డి స్కెచ్‌లు గీశారంటూ చెప్పుకొచ్చారు. కానీ ఆ పార్టీలోకి వెళ్లిన కథ దేవుడెరుగు కానీ.. అధికార పార్టీ నుంచి ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్‌తో పాటు చిలమత్తూరు జడ్పీటీసీ, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు టీడీపీకి మారారు. పార్టీ వీడుతున్నా ఆ పార్టీ నాయకుల్లో చలనం కనిపించలేదు. ప్రతిపక్షంతో పోలిస్తే వైసీపీ ఆ దూకుడులో విఫలమైందని అధికార పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు. ఎవరైనా పార్టీ మారతారని తెలిస్తే ముఖ్యులు వారి వద్దకి వెళ్లి తాయిలాలు ఆశ చూపడం, బుజ్జగించడం చేస్తుంటారు. కానీ అలాంటివి ఎక్కడా కనిపించలేదు.

నగదు పంపిణీకి పక్క జిల్లా నాయకులు..?

ఓటర్లకు నగదు పంపిణీ చేసేందుకు పొరుగు జిల్లా నాయకులు వస్తారని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు. అది కూడా రేపే మాపో ప్రారంభమవుతుందని, స్థానిక నాయకులను నమ్మలేక పక్క జిల్లా నాయకులు వస్తారని చెప్పుకుంటున్నారు. దీని వల్ల స్థానిక నాయకులు గుర్రుగా ఉన్నారు. అసలు ప్రచారమే సరిగా నిర్వహించలేదు, నగదు పంపిణీకి పక్క జిల్లా నాయకులు వస్తారని చెప్పడంతో పుండు మీద కారం చెల్లినట్లు ఉంది. అసలే నియోజకవర్గంలో ప్రచారం తూతూ మంత్రంగా సాగుతుండగా, మరో వైపు నగదు పంపిణీకి ఇతర జిల్లా నాయకులు వస్తున్నారని చెప్పడంతో స్థానిక నాయకులు రగిలిపోతున్నారు. మొత్తానికి హిందూపురం వైసీపీలో నైరాశ్యం నెలకొంది.



స్మార్ట్‌సిటీగా అమ్మవారిపల్లి



కియతో వెలుగులు

పది గ్రామాలకు మహర్దశ.. నాడు రైతు కూలీలు.. నేడు కోటీశ్వరులు

పంటలు సాగుచేయడం.. నష్టాలపాలుకావడం.. అప్పులు చేయడం.. దినదినగండంగా బతకడం.. ఇది ఒకప్పటి పెనుకొండ రైతుల దుస్థితి.. కియ పరిశ్రమ రాకతో ఒక్కసారిగా వారి జీవితాలు మారిపోయాయి. కొత్త వెలుగులు ప్రసరించాయి. భూములకు రెక్కలు వచ్చాయి. వేల రూపాయలు పలికే భూములు కోట్లతో కొనుగోలు చేశారు. కొంత పరిశ్రమలకు పోగా.. మిగిలిన భూముల్లో వాణిజ్య సముదాయాలు నిర్మించి నెలనెలా ఆదాయం పొందుతున్నారు.



అమ్మవారిపల్లిలో వెలసిన భవనాలు

పెనుకొండ రూరల్: ఒకప్పుడు సాగునీరు లేక వ్యవసాయం చేస్తూ పెట్టిన పెట్టుబడులు చేతికందక అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అలాంటి వారి జీవితాల్లో కియ పరిశ్రమ ఏర్పడటంతో కొత్త వెలుగులు చిగురించాయి. కియ కార్లపరిశ్రమ రావడంతో అ మ్మవారిపల్లి, కురుబవాండ్లపల్లి, గుట్టూరు, మునిమడుగు, దుద్దేబండ తదితర పది గ్రామాల కు మహర్దశ వచ్చింది. ఆ గ్రామాలు ఆర్థికం గా అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి. పరిశ్రమ రాకతో యువతకు ఉద్యోగాలు, వ్యాపారపరంగా జీవన విధానం మెరుగుపడింది. చంద్రబాబు కృషి ఫలితంతో కియ పరిశ్రమ వచ్చిందని, ఆయన రుణం తీర్చుకుంటామని రైతులు పేర్కొంటున్నారు.

పెద్ద పెద్ద భవనాల నిర్మాణం

కియ పరిశ్రమ రావడంతో ఐసీఐసీఐ, కెనరాబ్యాంక్, కొటక్ మహీంద్ర, తదితర బ్యాంకులు వెలిశాయి. పరిశ్రమకు రైతులు భూములు ఇవ్వడంతో వచ్చిన పరిహారంతో విలాసవంతమైన భవనాలు వెలిశాయి. ఒక్కో రైతుకు రూ.లక్ష నుంచి రూ.3లక్షల దాకా అద్దెలు వస్తున్నాయి. జాతీయ రహదారి ఆనుకుని ఉండడంతో పరిశ్రమకు అవసరమయ్యే పరికరాలు కంటైనర్ల ద్వారా నిత్యం వేల సంఖ్యలో కియ వద్ద అమ్మవారిపల్లిలో దర్శనమిస్తుండగా ఈ ప్రాంతం స్మార్ట్‌సిటీగా మారిపోయింది.

ఆర్థికంగా ఎదుగుతున్నాం



గతంలో నాకున్న వ్యవసాయ పొలంలో వేరుశనగ సాగుచేసి తీవ్ర నష్టాలపాలయ్యా. పరిశ్రమ కోసం మూడున్నర ఎకరాలు ఇచ్చా. వచ్చిన పరిహారంతో ఇళ్లు నిర్మించుకున్నాం. రూ.40వేలు అద్దె వస్తోంది. ఆర్థికంగా ఎదుగుతున్నాం. చంద్రబాబు రుణం తీర్చుకోలేం.

- రామాంజనేయులు, రైతు, అమ్మవారిపల్లి

చంద్రబాబు రుణం తీర్చుకుంటాం



మాకున్న 13 ఎకరాల్లో గతంలో టమోటా, మిరప, వేరుశనగ పంటలు సాగుచేసి గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడేవాళ్లం. కియ పరిశ్రమకు 12 ఎకరాలు ఇచ్చాం. మిగిలిన భూమిలో ఇల్లు, భవనం నిర్మించుకున్నాం. నెలనెలా వస్తున్న అద్దెలతో ఆర్థికంగా ఎదుగుతున్నాం. 13న జరిగే ఎన్నికల్లో చంద్రబాబు రుణం తీర్చుకుంటాం.

- వెంకటరెడ్డి, రైతు, అమ్మవారిపల్లి

బాబు చేసిన మేలు మరువలేం




గతంలో వ్యవసాయం చేసి తీవ్రంగా నష్టపోయాం. కియ పరిశ్రమకు ఏడెకరాలు ఇచ్చా. వచ్చిన పరిహారంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాం. పరిశ్రమ రావడంతో చుట్టుపక్కల పది గ్రామాలు అభివృద్ధి చెందాయి. చంద్రబాబు నాయుడు చేసిన మేలు జీవితంలో మరువలేం.

- భాస్కర్ రెడ్డి, రైతు, అమ్మవారి పల్లి

రూ.19.72 లక్షల నగదు పట్టివేత

బ్రహ్మసముద్రం, మే 8 : మండలంలోని పోలేపల్లి దగ్గర ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బుధవారం పోలీసులు భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పరశురాముడు తెలిపిన మేరకు.. బ్రహ్మసముద్రం మండలం కపటలింగనపల్లి రోడ్డు పోలేపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఓ ద్విచక్ర వాహనంలో కర్ణాటక రాష్ట్రం చెళ్లకెర నుంచి రాయదుర్గం పట్టణానికి వెళుతున్న శివ, మంజు అనే ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేసి వారి నుంచి రూ. 19,72,500 స్వాధీనం చేసుకున్నారు. వాటికి సరైన పత్రాలు చూపించకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. వీరిద్దరు కూడా అధికార పార్టీకి చెందిన వ్యక్తులు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అలాగైతే.. ఇలా చేయొచ్చు..!



అనంతపురం టౌన్, మే 8: ఎన్నికల రోజు పోలింగ్‌బూత్‌కు వెళ్లినపుడు అక్కడ మీ ఓటు లేకపోయినా.. ఓటరు జాబితాలో మీపేరు గల్లంతయినా.. మీ ఓటరు కార్డుతోపాటు ఆధార్‌కార్డు చూపించి సెక్షన్ 49 ఏ కింద చాలెంజ్ ఓటు వేయవచ్చు. మీ ఓటు అప్పటికే ఇతరులు వేసేసి వెళ్లినట్టయితే.. ఓటరు ధైర్యంగా టెండర్ ఓటు అడగొచ్చు. ఇలా ఏ బూత్‌లోనైనా 14శాతం దాటి టెండర్ ఓట్లు పోలైతే అక్కడ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రీపోలింగ్ నిర్వహిస్తారు.

జన కేతనం

ఆంధ్రజ్యోతి



వైసీపీ ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటున్న బ్రాహ్మణపల్లి తండా యువకులు

ఎన్నికలొస్తేనే.. గుర్తొస్తామా?

ఏం చేశారని ఓట్లేయాలి?
ఏ మొహం పెట్టుకుని ఓట్లడుగుతారు?
వైసీపీ నాయకులను నిలదీసిన తండా యువకులు

పుట్టపర్తి రూరల్, మే 8: 'ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గెలిచాక ఐదేళ్లలో ఒకసారి మాత్రమే మా తండాకు వచ్చారు తప్ప.. అభివృద్ధి చేసిందేమీ లేదు. మళ్లీ ఐదేళ్లకు మా ఊరొచ్చారు. ఎన్నికలొస్తేనే గుర్తొస్తామా?' అంటూ ప్రచారానికి వచ్చిన వైసీపీ నాయకులను జిల్లా కేంద్రం పరిధిలోని బ్రాహ్మణపల్లి తండా యువకులు నిలదీశారు. ఈ పరిణామంతో వైసీపీ నాయకులు అవాక్కయ్యారు. వైసీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకుడు సాయిరాంరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బ్రాహ్మణపల్లిలో ప్రచారం నిర్వహించారు. తమ తండాలో ప్రచారం చేయొద్దని కొంతమంది యువకులు అడ్డుకున్నారు. 'తండాలో అభివృద్ధే చేయని మీకు ఓట్లేసే ప్రసక్తే లేద'ని తెగేసి చెప్పారు. దీంతో కంగుతిన్న వైసీపీ నాయకులు అక్కడి నుంచి జారుకున్నారు.

ఎన్నికల విధులు లేనివారికి పోస్టల్ బ్యాలెట్!

హిందూపురంలో చోద్యం

రెండో ఆర్డర్ విషయం తెలియదన్న నోడల్ అధికారి
ఆర్‌ఓ, ఈసీకి ఫిర్యాదు చేస్తామన్న టీడీపీ నాయకులు
అధికారిపై చర్యలకు డిమాండ్

హిందూపురం, మే 8: ఆయన మున్సిపల్ కమిషనర్. ప్రస్తుతం హిందూపురం నియోజకవర్గ ఎన్నికల నోడల్ అధికారి. ఎన్నికలకు సంబంధించిన ఆర్డర్ వచ్చిన విషయం తనకు తెలియదని చెప్పడం గమనార్హం. దీనిపై టీడీపీ నాయకులు మండిపడ్డారు. హిందూపురం నియోజకవర్గంలో 306 మందిని తొలుత ఎన్నికల విధులకు కేటాయించారు. ఆ తరువాత కొన్ని రోజులకు రెండో ఆర్డర్ ఎన్నికల సంఘం విడుదల చేసింది. అందులో 120 మందిని మాత్రమే ఎన్నికల విధులకు తీసుకుంటామని స్పష్టంగా తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్, నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి దానిని పట్టించుకోకుండా 306 మందికీ పోస్టల్ బ్యాలెట్ ఇప్పించారు. విషయం బుధవారం వెలుగు చూసింది. టీడీపీ పొలిటికల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, ఎలెక్షన్ చీఫ్ ఏజెంట్ జేవీ అనిల్‌కుమార్, నాగరాజు.. మున్సిపల్ కమిషనర్‌ను కలిశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో లేనివారికి పోస్టల్ బ్యాలెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. తనకు రెండో ఆర్డర్ వచ్చిన విషయం తెలియదని చెప్పుకొచ్చారు. కీలక బాధ్యతల్లో ఉండి తెలియదని చెప్పడం ఏంటని శ్రీనివాసరావు నిలదీశారు. ఉద్దేశపూర్వకంగానే విధుల్లో లేనివారికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చారంటూ మండిపడ్డారు. అధికార పార్టీకి మేలు చేసేందుకే ఇలా పోస్టల్ బ్యాలెట్ ఇచ్చారని ఆరోపించారు. దీనిపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు టీడీపీ నాయకులు తెలియజేశారు.



కమిషనర్‌ను నిలదీస్తున్న టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు


డీఐజీగా షేముషి బాజపాయి



అనంతపురం క్రైం, మే 8: అనంతపురం రేంజ్ డీఐజీగా డాక్టర్ షేముషి బాజపాయి నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఆమె ప్రస్తుతం రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో డీఐజీ అమ్మిరెడ్డిని ఎన్నికల కమిషన్ బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆ స్థానంలో నియమించేందుకు ముగ్గురు ఐపీఎస్ అధికారుల పేర్లతో జాబితా పంపాలని ఎన్నికల కమిషన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం 2008 బ్యాచ్‌కు చెందిన రాజమహేంద్రవరం ఎస్పీ షేముషి, టీటీడీలో విధులు నిర్వర్తిస్తున్న గోపినాథ్ జెట్టి, చిత్తూరు ఎస్పీ ఎస్.సెంథిల్‌కుమార్ పేర్లను పంపింది. వీరిలో షేముషి పేరును ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన షేముషి. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం తొలుత ఆదోనిలో ఏఎస్పీగా, కృష్ణా జిల్లా ఏఎస్పీగా పనిచేశారు. 2013లో విశాఖపట్నం డీసీపీగా, 2014లో తొలిసారి మెదక్ జిల్లా ఎస్పీగా పనిచేశారు. 2015లో బాలానగర్ డీసీపీగా పనిచేసి, అనంతరం విజయవాడ రైల్వే ఎస్పీగా పనిచేశారు. బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా బాధ్యతలు చేపట్టాలని ఎన్నికల కమిషన్ ఆమెను ఆదేశాలిచ్చింది.

పుట్టపర్తిలో.. హోరాహోరీ

- వైసీపీ అభ్యర్థి దందాలపై జనంలో వ్యతిరేకత
- మితిమీరిన బంధువుల జోక్యం
- పల్లె సింధూరారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మధ్యే పోరు



పుట్టపర్తి, మే 8 : సత్యసాయి అవతరించిన పుట్టపర్తికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. సత్యసాయి బోధనలు సేవలను గుర్తించిన ప్రభుత్వం 2009లో పుట్టపర్తి కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా 2022లో పుట్టపర్తి కేంద్రంగా జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పుట్టపర్తికి మరింత గుర్తింపు వచ్చింది. 2009 నుంచి మూడుసార్లు నియోజకవర్గం కేంద్రంగా ఎన్నికలు జరిగాయి. 2009, 2014లో రెండుసార్లు పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేశారు. 2019లో వైసీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గెలిచారు. నియోజకవర్గంలో పుట్టపర్తి మున్సిపాలిటీ పుట్టపర్తిరూరల్, కొత్తచెరువు, బుక్కపట్నం, నల్లమాడ, ఓడీసీ, అమడగూరు మండలాలు ఉన్నాయి. 241 పోలింగ్‌కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 2,16,635 ఇందులో పురుషులు 1,06,788 మంది, మహిళలు 1,09,835, ఇతరులు 12 మంది ఉన్నారు. పుట్టపర్తిలో ఇతర పార్టీల అభ్యర్థులు రంగంలో ఉన్నా ప్రధాన పోటీ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి, వైసీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మధ్యే నెలకొంది. ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డి చేసిన దందాలు ఆయనపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది.

ప్రతి పనికీ ఓ రేటు..



పుట్టపర్తి నియోజకవర్గంలో ఎవరు ఏ పనిచేసినా దానికొక రేటు కట్టి కమీషన్ కింద కొంత మొత్తం కప్పం చెల్లించాల్సిందే. పుట్టపర్తి పట్టణాభివృద్ధి పరిధిలో ఎక్కడ భవనం, అపార్టుమెంట్లు నిర్మించినా, లేఔట్లు వేసినా పుడా అనుమతులు ఎలా ఉన్నా ఎమ్మెల్యే అనుమతులు లేనిదే ఎలాంటి పనులు చేయరాదని నిబంధనలు ఉన్నాయి. ప్రతిదానికి ఒకరేటు కట్టి వసూలు చేస్తారనే విమర్శలు ఉన్నాయి.

ఇసుక అక్రమ రవాణా



నియోజకవర్గంలో ముఖ్యమైన నది చిత్రావతి. ఆ తర్వాత స్థానం వంగపేరు, ఎమ్మెల్యే అనుచరులు ద్వారా ఇసుక అక్రమరవాణా చేసి కోట్లు కొల్లగొట్టారనే విమర్శలు ఉన్నాయి. చిత్రావతినదిని ఎడాపెడా తవ్వేసి నది రూపురేఖలను ఛిద్రం చేశారు.

భూములు స్వాహా



ఎమ్మెల్యే కోట్లు విలువచేసే భూములను కొనడం, డబ్బులు చెల్లించకనే వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ఆ తర్వాత డబ్బులు ఇస్తానని చెప్పడమే కాని చెల్లించేది ఉండదు. ఇలా తన అనుచరులు ద్వారా ఇతరుల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం, వాటిని కబ్జాచేయడం నియోజకవర్గంలో పరిపాటిగా మారింది.

సొంత పొలాలకు సత్యసాయి నీరు

మూడు దశాబ్దాలుగా సత్యసాయి వాటర్ ప్రాజెక్టుద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఎమ్మెల్యే సొంతమండలం నల్లమాడలోని నల్లసింగయ్యపల్లెలో తన తోటకు సత్యసాయి తాగునీటి పథకం ప్రధాన పైపులైన్ నుంచి పెద్దపైపు ఏర్పాటు చేసుకుని నాలుగేళ్లుగా తనతోటకు మళ్లించి ఎమ్మెల్యే నీటిచౌర్యానికి పాల్పడ్డారు.

సొంత పార్టీలోనే వ్యతిరేకత



పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిపై సొంతపార్టీలోనే బలమైన నాయకులు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. వీరిలో పాముదుర్తి ఇంద్రజిత్‌రెడ్డి, కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి, లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి ముఖ్యులు. ఆది నుంచి శ్రీధర్‌రెడ్డికి టిక్కెట్ ఇవ్వకూడదంటూ వ్యతిరేకిస్తున్నారు. రెండోసారి కూడా శ్రీధర్‌రెడ్డికే టిక్కెట్ ఇవ్వడంతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి రాజీనామా చేశారు. మరికొంతమంది పార్టీనే వీడి టీడీపీలో చేరిపోయారు.

ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బలాలు

- నూతన జిల్లా ఏర్పాటు చేయడం
- ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు
- బలమైన వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం.
- బంధువర్గం ఎక్కువగా ఉండటం.

బలహీనతలు

- బుక్కపట్నం చెరువు ముంపు బాధితులకు పరిహారంపై మాట నిలుపుకోకపోవడం
- 193 చెరువులకు కృష్ణాజలాలతో నింపుతానని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోవడం
- బలమైన నాయకులు వ్యతిరేకించడం
- కప్పలబండ పారిశ్రామికవాడలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయకపోవడం
- మున్సిపల్ భవనం, చిత్రావతి సుందరీకరణ, భూగర్భడ్రైనేజీ విస్తరణ చేయకపోవడం
- జగనన్న కాలనీల్లో అనుచరుల కబ్జాలు, రియల్‌ఎస్టేట్ దందాలు

టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి బలాలు

- మామ పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యే, మంత్రి, చీఫ్‌విప్‌గా పనిచేయడం
- మామ నిత్యం నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆపదలో ఆదుకుంటుండడం
- ఉన్నత విద్యావంతురాలిగా మహిళల్లో ఆదరణ
- వైసీపీ అసమ్మతినేతలు టీడీపీలో చేరడం
- టీడీపీ అసమ్మతి నేతలు అందరూ వెంట నడవడం
- ఆర్థికంగా బలంగా ఉండటం

బలహీనతలు

- మొదటిసారి పోటీలో ఉండటం
- రాజకీయ అనుభవం లేకపోవడం
- స్థానికంగా లేకపోవడం
- పార్టీ నాయకులతో పరిచయాలు లేకపోవడం

సంతకాలు చేసి పోండి..!

అధికారుల బాధ్యతారాహిత్యం
అనంత జూనియర్ కళాశాలలో ఓపీఓల ఆందోళన



సంతకాలు చేయడానికి ఎగబడుతున్న ఓపీఓలు

అనంతపురం టౌన్, మే 8: అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎన్నికల అధికారుల బాధ్యతారాహిత్యం మరోసారి బయటపడింది. సరైన ఏర్పాట్లు చేపట్టకపోవడంతో ఓపీఓలు అధికారుల తీరుపై బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆందోళనకు దిగారు. అనంతపురం నియోజకవర్గంలో ఈనెల 13న జరిగే పోలింగ్‌కు ఇతర నియోజకవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను నియమించారు. వీరందరినీ బుధవారం అనంతపురం జూనియర్ కళాశాలలో శిక్షణకు హాజరుకావాలని ఆదేశించారు. దీంతో దాదాపు 1400 మంది వచ్చారు. ఇక్కడ వారికి ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. కనీసం ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలను కూడా చెప్పలేదు. వచ్చిన వారందరు రిజిస్టర్‌లో సంతకాలు చేసి పోవాలన్నారు. దానికి కూడా సరైన ఏర్పాట్లు లేక గంటల తరబడి నిలబడడం, పైగా ఉక్కపోతకు అల్లాడిపోయారు. దీంతో ఒక్కసారిగా అధికారుల తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టి నినాదాలు చేయడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. అక్కడ ఉన్న తహసీల్దార్ వారిని మైక్ ద్వారా సముదాయించడం కనిపించింది.

పట్టాల పంపిణీలోనూ తోపు రాజకీయం..!

అనంతపురంరూరల్, మే 8: అర్హతే ప్రామాణికం..అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తాం అంటూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నిత్యం జనం ముందు చెప్పే మాటలు. వారి మాటలకు చేతలకు పొంతన ఉండదని జనం నుంచి వినిపిస్తున్న మాట. రూరల్ మండలం కొడిమి పంచాయతీలో ఇళ్ల పట్టాల పంపిణీ ఇందుకు నిదర్శనమని గ్రామస్థులు అంటున్నారు. కొడిమి పట్టాల పంపిణీలో వైసీపీ సానుభూతి పరులకే అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఎక్కడైన తమ పార్టీ వారైతే..ఒకటి రెండు ఎక్కువ ఇచ్చే సందర్భాలుంటాయి. ఇక్కడ మాత్రం దాదాపు వైసీపీ సానుభూతి పరులే ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలో అధికార పార్టీకి చెందిన వారేనా అర్హులు.. మరె వరూ లేరా అని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇదేనేమో..తోపుదుర్తి వారి రాజకీయమంటే అని పెదవి విరుస్తున్నారు.

వైసీపీ వారికే అధిక ప్రాధాన్యం

పట్టాలన్నీ వైసీపీ వారికే..

మండలంలోని నరసనాయనికుంట, కొడిమి, పాపంపేట పరిధిలోని వారికి కొడిమి గ్రామ సమీపంలోని సర్వే నెంబరు 149,136లో పట్టాలు పంపిణీ చేశారు. ఇందులో పాపంపేట పరిధిలోని 266 మందికి, నరసనాయనికుంట 38 మందికి, కొడిమిగ్రామ పరిధిలో 80 మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. కొడిమి గ్రామంలో ఇళ్ల పట్టాలు పొందిన వారిలో వైసీపీ సానుభూతి పరులే అధికంగా ఉన్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. 80మందిలో దాదాపు వైసీపీ వారే ఉన్నట్లు చెబుతున్నారు. గ్రామంలో పదుల సంఖ్యలో పేదలు ఉన్నా.. వారందరినీ పక్కన బెట్టి వైసీపీ నాయకులు చెప్పిన..ఆ పార్టీ వారికే ఎక్కువగా ఇచ్చినట్లు గ్రామంలో చర్చించుకుంటున్నారు. గ్రామ సమీపంలో ఇళ్ల పట్టాలు పొందిన వారికి ఇంత వరకు స్థలాలు చూపలేదంటున్నారు. పేరుకు మాత్రమే పట్టాలు పంపిణీ చేసి..స్థలాలు చూపించలేదంటున్నారు. సాధారణంగా ఇళ్ల స్థలాలను సిద్ధం చేసి లబ్ధిదారులకు కేటాయించాల్సి ఉంటుంది. ఇక్కడ అదేమీ లేకుండానే పట్టాలు పంపిణీ చేశారు.



ఇళ్ల స్థలాలకు కేటాయించిన స్థలం

79 మంది వైసీపీ వారే..



మూడు నెలల కిందట గ్రామంలోని వారికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందులో ఎక్కువ శాతం మంది వైసీపీ వారే ఉన్నారు. గ్రామంలో 80 మందికి పట్టాలు ఇస్తే.. అందులో 79 మంది వైసీపీకి చెందిన వారే ఉన్నారు. పట్టాలు పొందినవారికి ఇంత వరకు స్థలాలు కూడా చూపించలేదు. అంతే కాకుండా తెల్లకాగితంపై ఫొటోలు అతికించి ఇంటి పట్టా అంటూ ఇచ్చారు. ఇలాంటి పట్టాలు ఎప్పుడు చూసింది లేదు.

- ఎల్లప్ప, కొడిమి

అర్హులను వదిలేశారు



గ్రామం, పంచాయతీ పరిధిలోని కాలనీల్లో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ ఇక్కడే ఉంటున్నారు. అలాంటి వారందకి ఇళ్లపట్టాలు ఇవ్వకుండా వదిలేశారు. కేవలం అధికార పార్టీ నాయకులకు, నాయకులు చెప్పిన వారికి.. ఆపార్టీ సానుభూతి పరులకు పట్టాలు ఇచ్చారు. గతంలో ప్రభుత్వంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చారు.

- బ్యాళ్ల రాము, కొడిమి



గోవిందవాడ రోడ్‌షోలో మాట్లాడుతున్న అంబికా లక్ష్మీనారాయణ



గోనబావిలో అంబికాకు గజమాలతో నాయకుల సత్కారం

వైసీపీని ఇంటికి పంపే సమయమొచ్చింది

అనంతపురం టీడీపీ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

బొమ్మనహాళ్, మే 8: ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు.. ఇలా అన్ని రంగాల వారు ఇబ్బందులకు గురయ్యారని, ఆ పార్టీని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని అనంతపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, బీజేపీ ఇన్‌చార్జ్ వసుందరదేవి, జనసేన ఇన్‌చార్జ్ మంజునాథ్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబికా మాట్లాడుతూ వైసీపీ మాయమాటలతో ఒక్క అవకాశం ఇచ్చి అన్ని రంగాల వారు తమ జీవితాలను నాశనం చేసుకున్నారని తెలిపారు. రైతులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావాలని, నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావాలని అన్నారు. ఈ ఐదేళ్ల అరాచకపాలనలో ప్రజలు నలిగిపోయారని, ఏ వర్గం వారు సంతోషంగా లేరని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత మద్యపాన నిషేధం చేసిన తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతామని చెప్పి నాసిరకం మద్యాన్ని అమ్మించి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని అన్నారు. ఎన్‌డీఏ కూటమి మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు. గోవిందవాడ గ్రామంలో ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి : అంబికా

గుమ్మఘట్ట: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గుమ్మఘట్ట మండలం గోనబావి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ ఆధ్వర్యంలో ఆయన గ్రామానికి చేరుకోగా అక్కడ ప్రజలు ఘనస్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందాలు పంచుకున్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం

హిందూపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి బీకే పార్థసారథి

రొద్దం, మే 8: రాష్ట్రంలో సాగుతున్న అవినీతి రాక్షస పాలనకు చరమగీతం పాడుదామని హిందూపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి బీకే పార్థసారథి ప్రజలను కోరారు. బుధవారం రొద్దం మండల పరిధిలోని వైటీరెడ్డిపల్లి, రంగాపురం, దొడగట్ట, డీఆర్ కొట్టాల, రెడ్డిపల్లి, గోనిమేకలపల్లి, పెద్దగువ్వలపల్లి, ఆర్.కొట్టాల, ఆర్.మరువపల్లి, రొద్దం, తిమ్మాపురం, బూదిపల్లి, శేషాపురం, కలిపి, కె.మరువపల్లి గ్రామాల్లో బీకే పార్థసారథి, పెనుకొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా బీకే పార్థసారథి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ కాలంలో పెనుకొండ నియోజకవర్గంలో రూ.1500కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రొద్దం, పావగడ, ప్రధాన రోడ్డును రూ.30కోట్లతో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. తొమ్మిది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు భవనాలు నిర్మించామన్నారు. రూ.35కోట్లతో ఎంజేపీ పాఠశాలకు నిధులు తీసుకొస్తే వైసీపీవారు పునాదులకే పరిమితం చేశారని తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి చెరువులకు నీరందించామని అన్నారు. రొద్దంలో వీధి వీధికి సీసీ రోడ్లు వేశామన్నారు. ప్రతి గ్రామానికి కమ్యునిటీహాలు నిర్మించామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి సౌకర్యాలు, సీసీరోడ్లు, అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి చేసేవారికే ప్రజలు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ వారి కల్లబొల్లి మాటలకు మోసపోకుండా ఒక్కక్షణం ఆలోచించి మంచి చేసేవారికి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీవీపీ నాయుడు, మాధవనాయుడు, సుబ్బరత్నమ్మ, నరసింహులు, రామకృష్ణప్ప, నరహరి, కురుబ కృష్ణమూర్తి, నరసింహులు, చిన్నప్పయ్య, ఆర్. కొట్టాల శ్రీనాథ్‌చౌదరి, తిరుపాల్‌నాయుడు, దొడగట్ట రామచంద్ర, శేషాపురం అరుణ్‌రెడ్డి, వీరాంజనేయులు, వాల్మీకి చంద్రశేఖర్, టైలర్ అంజనేయులు పాల్గొన్నారు.



పెద్ద గువ్వలపల్లిలో బీకే, సవితను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

నేటితో ముగియనున్న హోం ఓటింగ్

• అవగాహన కల్పనలో అధికారులు విఫలం • వైసీపీకే ఓటెయ్యాలని ఆ నాయకుల ప్రలోభాలు

అనంతపురం టౌన్, మే 8: జిల్లాలో శనివారం నుంచి ప్రారంభమైన హోం ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగుస్తోంది. జిల్లాలో మొత్తం 1,247 మంది హోం ఓటంగ్‌కు దరఖాస్తు చేసుకోగా... ఇప్పటికి 1,146 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని నోడల్ ఆఫీసర్ డీపీఓ ప్రభాకరరావు బుధవారం తెలిపారు. ఈ ఓటింగ్ కోసం జిల్లా వ్యాప్తంగా 38 టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన వారు గురువారం ఓటు వేసేలా సిబ్బంది చర్యలు తీసుకుందని తెలిపారు.



హోం ఓటింగ్‌పై ఆరా తీస్తున్న కలెక్టరు (ఫైల్)

అవగాహన కల్పనలో అధికారుల నిర్లక్ష్యం

ఎన్నికల కమిషన్ ఈసారి ఓటర్ల శాతం పెంచాలని పోలింగ్ బూత్‌లకు రాలేని వారికి ఉంటి వద్దనే ఓటు వేయడానికి అవకాశం కల్పించింది. అది కూడా 85 ఏళ్ల పై బడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసేందుకు వీలు కల్పించింది. అయితే దీనికి దరకాస్తు చేసుకున్న వారికే ఈ ఓటు వేసేలా చర్యలు తీసుకుంది. అయితే జిల్లా అధికారులు వారికి దీనిపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలయ్యారు. దీంతో జిల్లాలో 85 ఏళ్ల పైబడిన వారు 9,828 మంది ఉండగా ఇందులో కేవలం 618 మంది, దివ్యాంగులు జిల్లాలో 26,097 మంది ఉండగా ఇందులో కేవలం 629 మంది మాత్రమే దరకాస్తు చేసుకున్నారు. అంటే జిల్లాలో 35,925 మంది ఈ ఓటింగ్ అర్హులుగా ఉన్నా.. కేవలం 1247 మందే దరఖాస్తు చేసుకు న్నారు. ఇలా దరఖాస్తు చేసుకున్న వారిలో రాయదుర్గంలో 195 మంది, ఉరవకొండలో 72 మంది, గుంతకల్‌లో 276 మంది, తాడిపత్రిలో 53 మంది, శింగనమలలో 126 మంది, అనంతపురం అర్బన్‌లో 199 మంది, కళ్యాణదుర్గంలో 127 మంది, రాప్తాడులో 199 మంది ఉన్నారు.

వైసీపీ ప్రలోభాలు..

అధికార వైసీపీకి ఎదురుగాలి వీస్తుండడంతో గెలవడానికి ఏ చిన్న అవకాశాన్ని ఆపార్టీ నేతలు వదలుకోవడం లేదు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి ప్రలోబాలకు లొంగక పోవడంతో... వారి దృష్టి హోం ఓటింగ్‌పై పడింది. ఆ ఓట్లు తమకే వేయాలని కుట్రలు, కుతంత్రాలు పన్నడంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ముందుగానే ఆ ఓటర్లను గుర్తించి.. స్థానిక వైసీపీ నేతలు, వలంటీర్లను అప్రమత్తంచేశారు. వారి కుటుంబ సభ్యులను కలిసి బేరాలకు ఒప్పించడం... ఏదైన నెగిటివ్‌గా మాట్లాడితే ఇంకో రకంగా బెదరించడం లాంటి వాటికి తెగబడ్డారు. ప్రధానంగా రాప్తాడు, రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్, అనంతపురం అర్బన్ నియోజకవర్గాలలో ఈ వ్యవహారాలు సాగినట్లు సమాచారం. ఈ వ్యవహారం అంతా తెలిసినా పోలింగ్‌కు పోయిన అధికారులు సైతం సైలెంట్‌గా వారితో ఓటు వేయించుకొని వస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ఓటుకు డబ్బు పంపిణీపై నిఘా పెట్టండి

ప్రత్యేక వ్యయ పరిశీలకురాలు నీనానిగమ్

అనంతపురం, టౌన్, మే 8 : ఎన్నికలు దగ్గర పడడంతో ఓటర్లకు డబ్బులు పంపిణీ జరిగే అవకాశం ఉందని, ఈడబ్బు పంపిణీ అడ్డుకట్టకు నిఘా పెట్టాలని అధికారులకు జిల్లా ప్రత్యేక వ్య పరిశీలకులు, విశ్రాంత ఐఆర్ఎస్ నీనా నిగమ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో వ్యయ పర్యవేక్షణ నోడల్ ఆఫీసర్లు, ఎంసీఎంసీ నోడల్ ఆఫీసర్లతో కలెక్టరు వినోద్ కుమార్ సమక్షంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ పక్కాగా జరగాలన్నారు. ఇక ఎన్నికలకు నాలుగు రోజులే గడువుందని, సంబందిత వ్యయ కమిటీల మధ్య సమన్వయం ఉండాలని అన్నారు. రిజిష్టర్లలో ప్రతి ఖర్చు వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఎక్కడైనా మద్యం, డబ్బు పంపిణీ చేస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూపీఐ ద్వారా చిన్న స్థాయిలో నగదు బదిలీ జరిగే అవకాశం ఉందని, అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లాకు కర్నాటక ప్రాంతం నుంచి మద్యం, డబ్బు రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకోవా లన్నారు. సమావేశంలో పరిశీలకులు విలాస్ వి. షిండే, నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే, అమిత్‌కుమార్, వినాయక్, రిథమ్‌బద్ధ, జడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా, నగరపాలక కమిషనర్ మేగస్వరూప్, డీఆర్ఓ రామక్రిష్ణారెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న ప్రత్యేక వ్యయ పరిశీలకురాలు నీనా నిగమ్

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme court in W.P.(Civil) No. 536 of 2011 (Public interest foundation & ors.Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **BANDARU SRAVANI SREE D.NO.3-25, Siddarampuram (V), Bukkarayasamudram (M), ANANTAPURMU DISTRICT, A.P.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**
(Independent candiates should write "Independent" here)
Name of Election: **LEGISLATIVE ASSEMBLY**
Name of Constituency : **152-SINGANAMALA (S.C) ASSEMBLY CONSTITUENCY**

I, **BANDARU SRAVANI SREE** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. NO.	Name of Court	Case No. AND Date	Status of the Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	Not Applicable	Not Applicable	Not Applicable	U/S 151 CRPC Prevention of committing any cognizable offence
2.	Not Applicable	Not Applicable	Not Applicable	U/S 151 CRPC Prevention of committing any cognizable offence
3.	Not Applicable	Not Applicable	Not Applicable	U/S 151 CRPC Prevention of committing any cognizable offence
4.	Not Applicable	Not Applicable	Not Applicable	U/S 151 CRPC Prevention of committing any cognizable offence

(B) Details About cases of conviction of criminal offences

S.No	Name of Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1.	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3.	Not Applicable	Not Applicable	Not Applicable
4.	Not Applicable	Not Applicable	Not Applicable

* In the Case of Election to Council of States or Election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- BANDARU SRAVANI SREE
CANDIDATE OF TELUGU DESAM PARTY,
152 SINGANAMALA (S.C) ASSEMBLY CONSTITUENCY.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, The Hon'ble supreme court in W.P.(Civil) No. 536 of 2011 (Public interest foundation & ors.Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **DAGGUPATI PRASAD (DAGGUPATI VENKATESWARA PRASAD) S/o Daggupati Chinnarappa, D.NO.2/57, M.Bandameedapalli (V), Rapthadu (M), ANANTAPURMU DISTRICT, A.P.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**
(Independent candiates should write "Independent" here)
Name of Election: **General Elections, 2024 APLA**
Name of Constituency : **153- ANANTAPUR URBAN ASSEMBLY CONSTITUENCY**

I, **DAGGUPATI PRASAD (DAGGUPATI VENKATESAWRA PRASAD)** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. NO.	Name of Court	Case No. and Date	Status of the Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	The Special Judicial First Class Magistrate Mobile for Trail of Cases under PCR Act-cum-II Addl. Junior Civil Judge Court, Ananthapuramu	56/2015 29/04/2015	TheHon'ble High Court of Andhra Pradesh in I.A.No.1 of 2013 in CRLRC No. 1049 of 2023 and the Hon'ble High Court has passed interimorder on 20-12-2023 and stayed until next date of hearing	Under sections 147 (Guilty of rioting), 148 (whoever is guilty of rioting, being armed with a deadly weapons), 307(Attempt to murder),302(Murder),120(b)r/w 149 IPC (With a intention by al to commit Criminal Conspiracy) Bhumireddy Prasad Reddy was murdered by some persons. Rapthadu Police have registered a case in Cr.No.56/2015 and Included my name as A12. After investigation into the matter the police have deleted my name in the above case. Subsequently, the complaint by name K.Vamsi Krishna Reddy has filed protest petition in PRC No.16/2019 on the file of the Special Judicial First Class Magistrate Mobile for Trail of cases under PCR Act-cum-II Addl. Junior Civil Judge Court, Ananthapur. The said court took the case on cognizance under sections mentioned above in column No.C. Aggrieved by The above action I have preferred an appeal on the file of the Hon'ble High Court of Andhra Pradesh in I.A.No.1 of 2013 in CRLRC No.1049 of 2023 and Hon'ble High Court has passed interim order on 20-12-2023 and extended interim stay orders until next hearing.

(B) Details About cases of conviction of criminal offences

S.No	Name of Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1.	Not Applicable	Not Applicable	Not Applicable

* In the Case of Election to Council of States or Election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- DAGGUPATI PRASAD (DAGGUPATI VENKATESWRA PRASAD)
CANDIDATE OF TELUGU DESAM PARTY, 153- ANANTAPUR URBAN ASSEMBLY CONSTITUENCY

క్రికెటర్లు పేర్లు నమోదు చేసుకోండి

అనంతపురం క్లాక్‌టవర్, మే 8 : ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)లో ప్రాతినిథ్యం వహించే రైజింగ్ స్టార్స్‌జట్టులో స్థానం సంపాదించేందుకు అర్హత కలిగిన క్రీడాకారులు పేర్ల నమోదు చేసుకోవాలని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి మధు ఆచారి తెలిపారు. ఏపీఎల్ వేలంలో అర్హత సాధించని క్రీడాకారులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈనెల 10వ తేదీన విశాఖపట్నంలోని వైఎస్సార్-ఏసీఏ స్టేడియం, మంగళగిరిలోని ఏసీఏ స్టేడియం, కడపలోని వైఎస్సార్ స్టేడియాలలో ట్రయల్స్ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయత్రం 6.30 గంటల వరకు జరుగుతాయన్నారు. 18-28 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు అర్హులన్నారు. వివరాలకు 98661 57250లను సంప్రదించాలని కోరారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme court in W.P.(Civil) No. 536 of 2011 (Public interest foundation & ors.Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **PARITALA SUNITHAMMA W/o PARITALA RAVINDRA (LATE). D.NO.9-96, VENAKATAPURAM (VILLAGE), H/O NASANAKOTA, RAMAGIRI MANDAL, ANANTHAPURAMU DISTRICT.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**
(Independent candiates should write "Independent" here)
Name of Election: **LEGISLATIVE ASSEMBLY GENERAL ELECTION**
Name of Constituency : **155 RAPTHADU ASSEMBLY CONSTITUENCY**

I, **PARITALA SUNITHAMMA** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. NO.	Case No. AND Date	Name of Court	Status of the Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	(S.No.1) CRIME NO. 247/2023 Dt.04/10/2023 OF KANAGANAPA LLI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM, CASE IS UNDER INVESTIGATION	U/S. 341,188 R/W 149 IPC THE ALLEGATION IS MYSELF AND 127 OTHERS ON 04.10.2023 AT ABOUT 10.00 AM AT VALMIKI CIRCLE, KANAGANAPALLI VILLAGE FORMED INTO UNLAWFUL ASSEMBLY AND RAISED SLOGANS AGAINST THE CM AND WRONGLY RESTRAINED THE PUBLIC AND PASSES BY.	THE ALLEGATION IS MYSELF AND 127 OTHERS 04.10.2023 AT ABOUT 10.00 AM AT VALMIKI CIRCLE, KANAGANAPALLI VILLAGE FORMED INTO UNLAWFUL ASSEMBLY AND RAISED SLOGANS AGAINST THE CM AND WRONGLY RESTRAINED THE PUBLIC AND PASSERS BY WHO PROCEEDS ON THEIR WORK.
2.	(S.No.2) CRIME NO. 167/2023 DT.27/09/2023 OF ANANTHAPUR AMU II TOWN POLICE STATION, ANANTHAPURAMU.	CC NO. 1077/2023 ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU, PENDING TRAIL	PENDING TRIAL:	ON 27.09.2023 ABOUT 9.00 PM WHEN THE SI OF POLICE ALONG WITH OTHER STAFF AND OFFICERS CONDUCTING BANDOBASTH DUTY AT ABOUT 6.00 PM MYSELF AND TDP LEADERS AND CPI LEADER AND 37 OTHERS WERE PROCEEDING TOWARDS FROM RUDRAMPETA BYPASS TO ARTS COLLEGE NTR STATUE AND IN SPITE OF INFORMING THAT SECTION OF 30 OF THE POLICE ACT IS IN FORCE THEY PROCEEDED CAUSING INCONVENIENCE TO THE TRAFFIC
3.	(S.No.3) CRIME NO. 164/2023 DT.11/09/2023 OF RAMAGIRI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	PREVENTIVE ARREST OBTAINED SIGNATURE AND RELEASED ALL THE PERSONS AND THE CASE IS NOT CHARGED	ALLEGATION IS THAT MY SELF AND 14 OTHERS WERE PROCEEDING IN A GROUP ON THE ROAD AT VENKATAPURAM CROSS OF RAMAGIRI MANDAL ON VIEW OF ARREST OF NARA CHANDRABABU NAIDU EVEN INFORMING SECTION 30 POLICE ACT IS IN FORCE THE SI OF POLICE RAMAGIRI ARRESTED ME AND OTHER TO PREVENT US.
4.	(S.No.4) CRIME NO. 227/2023 DT.09/09/2023 OF CHENNEKOTHAPALLI POLICE SATION, SRI SATHYASAI DISTRICT.	JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	CHARGE SHEET IS FILE ON 11.03.2024 AND NO SUMMONS ARE ISSUED FOR EXPERIENCE	THE ALLEGATION IS THAT IN DISOBEDIENCE OF ORDERS PROMULGATED ON 09-09-2023 MY SELF AND 11 OTHERS AT ABOUT 8.30 AM I HAVE CONDUCTED PROTEST ON NH-44 NEAR NS GATE ON THE VIEW OF ARREST OF SRI NARA CHANDRABABU NAIDU CAUSING INCONVENIENCE
5.	(S.No.5) CRIME NO. 74/2023 DT.18/03/2023 OF ANANTHAPURAMU I-TOWN POLICE STATION, ANANTHAPUR AMU.	CC. NO. 945/2023 DT.19.03.2023 JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU. PENDING TRAIL	CHARGE SHEET FILED AND CASES IS PENDING FOR TRAIL IN CC NO. 945/2023 ON THE FILE OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU	ON 18.03.2023 AT ABOUT 11.00 PM MY SELF AND OTHER 6 TDP LEADERS GATHERED IN FRONT OF JNTU MAIN GATE AND STAGED DHARNA WITH OUT PRIOR PERMISSION AND VIOLATING SECTION 144 CRPC DEMANDING TO GIVE DECLARATION TO B.RAMBHUPAL REDDY WHO CONTESTED AS MLC
6.	(S.No.6) CRIME NO. 224/2022 DT.27/11/2022 OF CHENNEKOTHAPALLI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	UNDER INVESTIGATION	ON 26.11.2022 AT ABOUT 10.00AM MYSELF AND OTHERS SAT IN FRONT THE CK PALLI POLICE STATION FORMED INTO A GROUP CONDUCTING DHARNA FOR ABOUT ONE AND HALF HOUR AND RAISED SLOGANS AGAINS THE MLA, RAPTHADU CONSTITUENCY AND POLICE CAUSING INCONVINIENCE TO PUBLIC VIOLATED SEC-30 OF POLICE ACT.
7.	(S.No.7) CRIME NO. 97/2022 DT.26/08/2022 OF RAMAGIRI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	UNDER INVESTIGATION	IT IS ALLEGED THAT ON26/08/2022 AT ABOUT 10.30AM WITHOUT PRIOR PERMISSION MYSELF PARITALA SRIRAM AND OTHERS TDP ACTIVITS GATHERED IN FRONT OF POLICE STATION BY MAKING INAPPROPRIATE COMMENTS AGAINST CM AND MLA OF RAPTADU WHILE THE FIRST INFORMATE M.NAGARAJU SARPANCH OF RAMAGIRI WERE PROCEEDING TO ATTEND RAPTHADU MLA'S PROGRAME. CASE IS UNDER INVESTIGATION
8.	(S.No.8) CRIME NO. 53/2022 DT.23/03/2022 OF RAPTADU POLICE STATION, ANANTHAPUR AMU DISTRICT.	CC NO. 7/2023 JUDGE, SPECIAL COURT FOR TRIAL OF CRIMINAL CASES RELATING TO ELECTED M.PS & M.L.AS., VIJAYAWADA	NO CHARGES ARE FRAMED AND THE MATTER IS PENDING BEFORE THE HON'BLE COURT OF ANDHRA PRADESH IN CRIMINAL PETITION . 7854/2023 AND THE HON'BLE HIGH COURT GRANTED STAY FOR 8 WEEKS FROM 10.10.2023.	THE ALLEGATION ARE THAT ON 23/03/2022 AT ABOUT 11AM THE ASI OF POLICE AND OTHERS WERE ON BANDOBASTH DUTY MYSELF AND 40 OTHERS PROCEEDED TO NH-44 HYDERABAD TO BANGALORE ROAD FROM THE LAND ALLOTTED TO JOCKEY INDUSTRY AND AT TAHSILDAR OFFICE, RAPTADU OBSTRUCTED THE VEHICLES CAUSING INCONVENIENCE OF THE TRAFFIC GIVING SPEECHES ON THE VEHICLE.
9.	(S.No.9) CRIME NO. 193/2013 DT.05/10/2013 ANANTHAPUR AMU I TOWN POLICE POLICE STATION, ANANTHAPURAM.	CC NO.17/2022 JUDGE, SPECIAL COURT FOR TRIAL OF CRIMINAL CASES RELATING TO ELECTED M.PS & M.L.A'S., VIJAYAWADA	CASE IS ACQUITTED.	CASE IS ACQUITTED DATED: 30/01/2024. THE ALLEGATION IS THAT MYSELF AND OTHER 4/10/2013 AT ABOUT 10AM BY PROCEEDING TOWARDS OLD TOWN ANANTAPUR MYSELF AND OTHER PELTED STONE ON THE DEEKHSA SIBIRAM OF MLA GURUNATHA REDDY, STATUE OF YS RAJASEKHAR REDDY AND TORE FLEXIS AT TOWER CLOCK ETC.
10.	(S.No.10) CRIME NO. 520/2010 DT.22/12/2010 OF ANANTHAPUR AMU I TOWN POLICE POLICE STATION, ANANTHAPUR AM	JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU	AUCTION DROPPED AGAINST ME AND OTHERS	ON 22.12.2010 AT ABOUT 2.30 PM MYSELF AND 21 OTHER TDP LEADERS AND FOLLOWERS STAGED DHARNA IN FRONT OF COLLECTOR OFFICE DEMANDING TO SANCTION CROP INSURANCE TO ALL THE FARMER FOR FAILURE OF CROPS.
11.	(S.No.11) CRIME NO. 424/2009 DT.18/12/2009 OF ANANTHAPUR AMU I TOWN POLICE POLICE STATION, ANANTHAPURAM.	CC NO.294/2010 ADDITIONAL JUDICIAL MAISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU	CASE IS ACQUITTED	IT IS ALLEGED THAT ON 18/12/2009 MY SELF AND OTHER TDP LEADERS STAGED DHARNA INFRONT OF ROOPA MEDICAL STORE, ANANTHAPURAMU DEMANDING SAMAIKYA ANDHRA. MY SELF AND OTHERS SHIFTED TO GOVT HOSPITAL DUE TO FAST UNTO DEATH CASE IS ACQUITTED U/S 258/CRPC DATED 30/08/2011

(B) Details About cases of conviction of criminal offences

S.No	Name of Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
4.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
5.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
6.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
7.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
8.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
9.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
10.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
11.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

* In the Case of Election to Council of States or Election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- Smt.PARITALA SUNITHAMMA
CANDIDATE OF TELUGU DESAM PARTY, 155 RAPTHADU ASSEMBLY CONSTITUENCY.

అనంతను మరోసారి గెలిపిస్తే సర్వనాశనమే

● 20 నిమిషాల వర్షానికే నగరంలో రోడ్లన్నీ జలమయం ● కూటమి అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్





ప్రచారం చేస్తున్న దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, ప్రచారంలో పాల్గొన్న కేఎం జకీవుల్లా

అనంతపురం అర్బన్, మే 8: అనంత వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపిస్తే నగరం సర్వనాశనం అవుతుందని కూటమి అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆరో డివిజన్ పరిధిలోని నీరుగంటి వీధి, ఖాజా నగర్‌ల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ.. మంగళవారం రాత్రి 20 నిమిషాల వర్షానికే నగరంలోని ప్రధాన రోడ్లన్నీ వర్షపు నీరు, డ్రైనేజీ కాలువల నీటితో నిండిపోయాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి, నాలుగు సార్లు ఎంపీ, ఒక సారి ఎమ్మెల్యేగా గెలిచిన అనంత వెంకటరామిరెడ్డి చేసిన అభివృద్ధి ఇదేనా అని నిలదీశారు. గత ఎన్నికల ముందు మూడు నెలలకే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని, అలా చేయకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని ప్రజలకు చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఎన్నికల ప్రచారం చేస్తున్నారని నిలదీశారు. గతంలో వర్షాలొచ్చి నడిమివంక పరిసర ప్రాంతాలన్నీ మునిగిపోయాయని, ఆ సమయంలో నడిమివంకకు ఇరువైపులా వాల్స్ ఏర్పాటు చేసి ఇళ్లల్లోకి నీరుకాకుండా చేస్తానని హామీ ఇచ్చారని, మళ్లీ వర్షాలు వస్తున్నా ఇప్పటి దాకా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఒక సారి అవకాశం ఇస్తే.. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల వర్తింపుతో పాటు నగర అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూప, రవికాంత్ రమణ, విశాలాక్షి, వెంకటస్వామి, రామకృష్ణ, నెట్టెం బాలకృష్ణ, మేదర వెంకటేష్, వసుంధర, జనసేన నాయకులు విజయకుమార్, సరిత, మంజుల పాల్గొన్నారు.

ప్రముఖుల ప్రచారం: అనంతపురం నగరంలోని 11వ డివిజన్ పరిధిలో బుధవారం కూటమి అనంత అర్బన్ అభ్యర్థి సతీమణి దగ్గుబాటి శ్రీలక్ష్మి ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే అనంతపురం నగరంలోని 27వ డివిజన్‌లో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, 8వ డివిజన్‌లో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, 13వ డివిజన్‌లో టీడీపీ కురబ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ కురబ నారాయణ స్వామి, చెరుకూరి శివ, 16వ డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి కాలనీలో మాజీ కార్పొరేటర్ రహమత్ బీ, టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌రావు, సుధా, మహి, రామాంజి, సాదిక్ ప్రచారం చేశారు.



ప్రచారంలో బుల్లితెర నటులు, దగ్గుబాటి సతీమణి శ్రీలక్ష్మి

జకీవుల్లాతో కలిసి ప్రచారం: అనంతపురం నగరం 8వ డివిజన్ పరిధిలోని టీడీపీ రాష్ట్ర నాయకులు కేఎం జకీవుల్లాతో కలిసి దగ్గుబాటి ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. జకీవుల్లా మద్దతునిచ్చి ప్రచారంలో భాగస్వామ్యులు కావడంతో జోష్ కనిపించింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, రాష్ట్ర నాయకులు జకీవుల్లాలతో కలిసి ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

టీడీపీ అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా ఉండగా ఉంటామని దగ్గుబాటి ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక కొత్తూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు ఒక అవకావం ఇవ్వాలని, అధికారంలోకి రాగానే పేద ఆర్యవైశ్యులకు ఇళ్ల స్థలాలు ఇవ్వ డంతో పాటు పక్కాఇళ్లు నిర్మించిఇస్తామనిహామీ ఇచ్చారు.

బుల్లితెర నటుల ప్రచారం

అనంతపురంరూరల్: మండలంలోని ఎ.నారాయణపురం పంచాయతీలో బుల్లితెర నటులు సందడి చేశారు. దగ్గుబాటి ప్రసాద్‌కు మద్దతుగా కార్తీక దీపం ఫేమ్ అర్చన, సీరియల్ నటులు భవానీ, విక్రమాదిత్య రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. దగ్గపాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మితో కలసి తపోవనం సర్కిల్ నుంచి నారాయణపురం వరకు రోడ్డు షో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బల్లాపల్లవి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశ్.. నియోజకవర్గాన్ని వీడేందుకు సిద్ధమా..!

● నీవు ఆవేశపడితే... నా మనవడితో తొడ కొట్టిస్తా ● కూటమి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీత




మేడాపురంలో పరిటాల సునీత రోడ్‌షో, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

రాప్తాడు, మే 8: ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ఓటమి అర్థమైందని, అందుకే జూన్ 4న రాప్తాడు నియోజకవర్గాన్ని ఖాళీ చేసేందుకు సూట్ కేసులు సర్దుకొని సిద్ధంగా ఉన్నాడని కూటమి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు. మండలంలోని బోగినేపల్లి, పాలచెర్ల, గంగలకుంట, రాప్తాడులో పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి, దర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌తో కలిసి బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వంలో రూ. 5 వేల కోట్లతో అభివృద్ధి చేశానని, తోపులు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో మంజూరైన రోడ్లు, బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదన్నారు. వారి సొంత గ్రామానికి రోడ్డు వేయించని తోపులు.. అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వారు ఆవేశపడి తొడలు కొడితే... తన మనువడితో తొడ కొట్టిస్తానని హెచ్చరించారు. పార్థసారధి మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రకాష్‌రెడ్డి దౌర్జన్యాలు, అరాచకాలు చేశాడని అలాంటి వ్యక్తికి మరోసారి అవకాశం ఇస్తే రాప్తాడు అభివృద్ధి అటుంచి... సర్వనాశనం కావడం తథ్యమని అన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. తమ లక్ష్యం రాప్తాడు అభివృద్ధి... అరాచక ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని తొక్కడమేనని అన్నారు. తోపు సోదరులు కమీషన్ల రూపంలో రైతుల పొట్ట కొట్టడం మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ దర్మవరపు మురళి, కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గంగలకుంట రమణ, సర్పంచ్ తిరుపాలు, గోనిపట్ల శీనా సాకే జయరాముడు, నారాయణస్వామి, బీరన్న, కిష్టా పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి..

అనంతపురంరూరల్ : రాప్తాడు నియోజకవర్గంలోని ప్రాంతాల నుంచి పలువురు వైసీపీ నాయకులు అనంతపురం పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ సమక్షంలో పార్టీలోకి చేశారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంట, చిన్నంపల్లి పంచాయతీల్లోని రమణకొట్టాల నుంచి దండోరా రమణ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. సిద్ధార్థ సమక్షంలో ఆత్మకూరు మండలం సింగంపల్లి, బి.యాలేరు. తలుపూరు, పి.కొత్తపల్లి, చెన్నేకొత్తపల్లి మండలం వెల్దుర్తి, జంగాలపల్లి గ్రామాల నుంచి 30 కుటుంబాలు, మేడాపురం, పాలచెర్ల గ్రామం నుంచి 10 కుటుంబాలు పరి టాల సునీత సమక్షంలో టీడీపీలోకి చేరారు.



రాప్తాడులో యాపిల్ పండ్లహారంతో స్వాగతం

చెన్నేకొత్తపల్లి : మండలంలోని మేడాపురంలో పరిటాల సునీత ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో తాను మంత్రిగా ఉండి మేడాపురం చెరువుకు నీటిని తెప్పించానని గుర్తు చేశారు. తన భర్త పరిటాల రవీంద్ర ప్యాక్షన్‌ను పూర్తిగా నిర్మూలించగా... నేడు తోపుబ్రదర్స్ మళ్లీ అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రచారంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి, కన్వీనర్ ముత్యాలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబుళేశు, రామసుబ్బమ్మ, అంకే అమరేంద్ర, పసల పెద్ద వెంకటరాముడు, లడ్డు లక్ష్మయ్య, పసల వెంకటేశ్, జగదీశ్, రాము, పక్కీరప్ప, రాజా,శేషయ్య, శ్రీరాములు, నాగేలి సూర్యనారాయణ, చీమలఅనిల్, తిరుపాల్, నారాయణ, నరసింహమూర్తి, నాగేంద్ర పాల్గొ న్నారు. అలాగే మండలంలోని ఎర్రజిన్నన్న గారిపల్లి, పల్లెన్నగారిపల్లి గ్రామాల్లో టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్‌నారాయణచౌదరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కోర్టు ఉత్తర్వులు బేఖాతరు

అనంతపురం విద్య, మే 8: జిల్లా విద్యాశాఖాధికారులు హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక పెన్షనర్ల సంఘం రాష్ట్ర కో చైర్మన్ హరికృష్ణ ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై చేసిన వ్యాఖ్యలు పత్రిల్లో అచ్చయ్యాయి. దీంతో ఆయన ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనరి జిల్లా విద్యాశాఖాధికారులు సస్పెండ్ చేశారు. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన హైకోర్టు, తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకూ సస్పెన్షన్ ఆర్డర్‌ను రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించింది. పిటిషనర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గత నెల 29న ఆదేశించింది. మునుపటి పరిస్థితుల్లోనే ఆయనకు జీతం, పోస్టింగ్ ఇవ్వాలని సూచించింది. మూడువారాల్లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించింది. గత నెల 30 నుంచే ఆయను విధుల్లోకి తీసుకోవాల్సి ఉన్నా.. జిల్లా విద్యాశాఖాధికారులు ఖాతరు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై వైసీపీ నాయకుల దాడి

రాప్తాడు, మే 8: మండలంలోని ఎం. చెర్లోపల్లి గ్రామానికి చెందిన వైసీపీ ఫీల్డ్ అసిస్టెంట్ కుళ్లాయప్పపై వైసీపీ నాయకులే బుధవారం ఉదయం మరూరు టోల్ గేటు వద్ద దాడి చేశారు. ఎం. చెర్లోపల్లిలో ఉపాధి కూలీల వద్ద ఎమ్మెల్యే వదిన తోపుదుర్తి నయనతారెడ్డి బుధవారం ఉదయం ప్రచారం నిర్వహించి వెళ్లిపోయారు. అనంతరం చెర్లోపల్లికి చెందిన వైసీపీ నాయకులు నాగరాజు, అక్కులప్ప ఫోన్ చేసి ఫీల్డ్ అసిస్టెంట్ కుళ్లాయప్పను మరూరు టోల్ గేటు వద్దకు రమ్మన్నారు. అతను రాగానే నయనతారెడ్డి ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదని ఆగ్రహించారు. వారితోపాటు మరూరుకు చెందిన వైసీపీ నాయకులు హరిక్రిష్ణ, శ్రీ కృష్ణ కుళ్లాయప్పపై దాడి చేశారు. ఈ ఘటనపై రాప్తాడు పోలీసులకు ఫిర్యాదు చేస్తానని కుళ్లాయప్ప తెలిపారు.

రామగిరిలో వర్షం

రామగిరి, మే 8: రామగిరిలో మంగళవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. అయితే భారీ ఉరుములు, మెరుపులతో ప్రజలు హడలిపోయారు. రామగిరిలో ఉన్న టీజీవీ ట్రాక్ కంపెనీకి చెందిన గాలిమరపై పిడుగు పడటంతో దాదాపు రూ10 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని ఆ కంపెనీ సిబ్బంది తెలిపారు. గాలిమర జనరేటర్‌పైన రెక్కలు పూర్తిగా దెబ్బతిన్నాయి.




పిడుగుపాటుకు దెబ్బతిన్న గాలిమర, దగ్ధమైన రెక్క

వైసీపీ కార్యకర్తలపై కేసు

ధర్మవరంరూరల్, మే 8: ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిటాల సునీత ప్రచారంపై కనగానపల్లి మండలం రాంపురం గ్రామంలో మంగళవారం రాత్రి రాళ్ల దాడిచేసిన వైసీపీ కార్యకర్తలపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. పరిటాల సునీత రాంపురం గ్రామానికి ప్రచారం నిమిత్తం వెళ్లగా.. ముందుస్తుగా కాపుకాచిన కొందరు వైసీపీ కార్యకర్తలు రాళ్లతో దాడిచేశారు. పోలీసులు ఎంత వారించినా మద్యం మత్తులో ఆ వైసీపీ కార్యకర్తలు రాళ్లను జనాలపైకి విసిరారు. ఒకానొక దశలో పోలీసులపైకి తిరగబడ్డారు. దాడిచేసిన వైసీపీ కార్యకర్తలు రామ్‌మోహన్, నరేష్, శ్రీకాంత్, విజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారిని బుధవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

రేషన్ పంపిణీ పేరుతో డబ్బు పంపిణీ

శింగనమల మే 8: మండలంలోని పెద్ద జలాలపురం గ్రామానికి చెందిన ఓ డీలర్ భర్త, వైసీపీ నాయకుడు బుధవారం వైసీపీ తరఫున ఇంటింటి ప్రచారం చేశారు. అంతేకాకుండా రాత్రి రేషన్ పంపిణీచేస్తామని.. వచ్చిన కార్డుదారులకు డబ్బులను పంపిణీ చేశాడని స్థానిక టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి... చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.

వలంటీర్ తొలగింపు

నార్పల, మే 8: మండలంలోని సిద్దారాచెర్ల గ్రామానికి చెందిన వలంటీర్ యామిని విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీఓ రాముడు బుధవారం తెలిపారు. వలంటీర్ యామిని వైసీపీ తరుఫున ఎన్నికల ప్రచారం చేసినందుకు తొలగించామన్నారు.

నేడు 'ఎన్నికల భారతం' పుస్తకావిష్కరణ

అనంతపురం కల్చరల్, మే 8: జేఎన్‌టీయూ రోడ్డులోని అరసం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి నివాసంలో గురువారం సాయంత్రం 'ఎన్నికల భారతం' పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నానీల నాగేంద్ర ఓ ప్రకటనలో వెల్లడించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి ఆ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని, సాహితీ కారులు, సాహిత్యాభిమానులు విరివిగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

క్రికెటర్ల ఎంపిక పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, మే 8: స్థానిక అనంత క్రీడాగ్రామం ఆర్డీటీ స్టేడియంలో గురువారం సీనియర్ మహిళలు, అండర్-23, అండర్-15 బాలికల క్యాటగిరిలలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి మధు ఆచారి తెలిపారు. అలాగే ఆదివారం పురుషుల సీనియర్, అండర్-23 జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, క్రికెట్ కిట్, యూనిఫాంలతో ఆయా రోజుల్లో హాజరుకావాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కళ్యాణదుర్గంరూరల్, మే 8: ఓబుళాపురం గ్రామానికి చెందిన రైతు గొల్ల మనోహర్ (32) తన వ్యవసాయ పొలంలో వెళ్తుండగా.. సర్వీస్ వైర్ తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. మనోహర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెన్షనర్ల దెబ్బేంటో జగన్‌కు చూపిస్తాం

● కూటమి అభ్యర్థులను గెలిపించండి : ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ



మాట్లాడుతున్న ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు పాళంకి సుబ్బరాయన్

అనంతపురం ప్రెస్‌క్లబ్, మే 8: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పెన్షనర్ల దెబ్బేంటో జగన్‌కు రుచి చూపిస్తామని, వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు పాళంకి సుబ్బరాయన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దన గౌడ్ తేల్చిచెప్పారు. బుధవారం ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ ఎన్నికల ప్రచార యాత్ర ముగింపు సందర్భంగా స్థానిక ఓ ప్రముఖ హోటల్‌లో పెన్షనర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనలో పెన్షనర్లను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. ఈ ఐదేళ్ల పాలనలో ఏ పెన్షనర్ ఒకటో తేదీన పెన్షన్ తీసుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వ పెన్షనర్ల జీవితాలు నాశనమయ్యాయన్నారు. రివర్స్ పీఆర్సీ, డీఏల పెండింగ్, అడిషనల్ క్వాంటమ్ పెన్షన్ ఎత్తేసి ఇలా పలు రకాలుగా పెన్షనర్లను నానా రకాలుగా ఇబ్బం దులకు గురిచేశారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక ఇబ్బందులున్నా... సమయానికి పించన్‌లు, అలవె న్సులు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అలాంటి చంద్రబాబును కాదని ఒక్క ఛాన్స్ అంటే జగన్‌కు ఓటేశామని, ఫలితంగా ఐదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెన్షనర్లు దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నారని వాపోయారు. ఇప్పుడు అవకాశమొచ్చిందని, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికే రాష్ట్ర వ్యాప్తంగా కూటమిని గెలిపించాలని యాత్ర చేపట్టామని అన్నారు.

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.... తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఖచ్చితంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఒకటో తేదీన పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నీ చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో 'సీనియర్ సిటిజన్స్‌గా రాష్ట్రాన్ని కాపాడుకోవడం మన బాధ్యత' పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ఎన్ మూర్తి, కోశాధికారి టీ నాగభూషణం, జాయింట్ సెక్రటరీ కే వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. జయరామప్ప, జిల్లా కన్వీనర్ డి. ప్రభాకర్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు ఎం. వెంకటరమణ, పెన్షనర్ల సంఘం జిల్లా కోశాధికారి డి. రామకృష్ణ, పెన్షనర్లు పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ పోల్

వారికి రేపటి వరకు అవకాశం

అనంతపురం టౌన్, మే 8: పోస్టల్ బ్యాలెట్ కీలక ఓటర్ల పోలింగ్ ముగిసింది. జిల్లాలో 26,150 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేశారు. వీరిలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అంగన్‌వాడీలు 23,900 మంది ఉన్నారు. నాలుగో తేదీ నుంచి పోలింగ్ మొదలైంది. జాబితాలో ఓటర్ల పేర్లు గల్లంతు కావడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పందించి.. పోలింగ్ గడువును రెండు రోజులు పెంచి.. 8వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు కూడా ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ఓటుకు అవకాశం కల్పించింది. ఆ శాఖల వారు ఈ నెల 10వ తేదీ వరకు ఓటు వేయవచ్చని నోడల్ అధికారి, డీపీఓ ప్రభాకరరావు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్ల వద్దనే వారు కూడా ఓటు వేయాలని సూచించారు.



పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయడానికి వచ్చిన ఉద్యోగులు

ముస్లిం మైనార్టీల్లో విషబీజాలు నాటుతున్న వైసీపీ

● జగన్‌ను మైనార్టీలెవరూ నమ్మరు: మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

అనంతపురం అర్బన్, మే 8: ముస్లిం మైనార్టీలంతా టీడీపీతోనే ఉన్నారన్న అక్కసుతో ఆ వర్గాల్లో వైసీపీ విషపు బీజాలు నాటుతోందని మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ మండిపడ్డారు. బుధవారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీల ద్రోహి సీఎం జగన్ అంటూ ధ్వజమెత్తారు. ఐదేళ్లపాటు బీజేపీతో అంటకాగి... ఇప్పుడు టీడీపీపైనే విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌పై ఉన్న 32 కేసుల నుంచి తప్పించుకునేందుకు బీజేపీ ఏం చేసినా ఆయన వంతపాడారన్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన సీఏఏతో పాటు ఇతర చట్టాలకు అడగకపోయినా జగన్ మద్దతునిచ్చారని గుర్తు చేశారు. జగన్ నమ్మొద్దని మైనార్టీల వర్గాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునఃనిర్మాణం, అభివృద్ధికి చంద్రబాబునాయుడు నాయకత్వం చాలా అవసరమన్నారు. ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లకు ఎలాంటి ఢోకా లేద న్నారు. టీడీపీ అధికాంరంలోకి రాగానే ముస్లిం, మైనార్టీలకు గతంలో అందించిన అన్ని పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. ముస్లిం, మైనార్టీలంతా ఏకమై కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు సైఫుద్దీన్, ఇస్మాయిల్, ఉమర్, బాబాఫకృద్దీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

కోడ్ ఉల్లంఘిస్తూ... ఇంటింటికీ సిద్ధం స్టిక్కర్లు

చెన్నేకొత్తపల్లి, మే 8 : మండలంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారు. వైసీపీ ప్రచారంలో భాగంగా చాలా గ్రామాల్లో జగన్ కోసం సిద్ధం స్టిక్కర్లను ఇళ్లకు, రద్దీగా ఉంటే ప్రాంతాల్లో అతికిస్తున్నారు. దీనిపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా... చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు. కాగా అక్కడక్కడ పలువురి ఇంటి యజమానులు స్టిక్కర్లను అంటించడాన్ని వ్యతిరేకించారు. దీనిపై ఎంపీడీఓ మోహన్‌కుమార్‌ను వివరణ కోరగా.. ఈ విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సిబ్బంది ద్వారా ఆ స్టిక్కర్లను తొలగించామని, ఇంకా ఎక్కడైనా ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.




మేడాపురంలో ఇళ్ల గేటుకు అతికించిన సిద్ధం స్టిక్కర్లు

టీడీపీని గెలిపిస్తే అన్నివర్గాలకూ న్యాయం



బుక్కరాయసముద్రంలో రామలింగారెడ్డి, శ్రీధర్‌బాబు ప్రచారం

బుక్కరాయసముద్రం, మే 8: ఈ ఎన్నికల్లో టీడీపీ గెలిస్తేనే అన్ని వర్గాలకూ సమన్యాయం లభిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబా అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలపై భారీగా ఖర్చుల భారం మోపిందన్నారు. బుధవారం బుక్కరాయసముద్రంలోని అనంతసాగర్‌కాలనీ, కొర్రపాడు, పసులూరు, చెన్నంపల్లి కేకే ఆగ్రహారం గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి బండా రు శ్రావణీశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికాలక్ష్మీనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేకే అగ్రహా రంలో బండారు శ్రావణీశ్రీ సోదరి కిన్నెర శ్రీ, ఎంపీ అభ్యర్థి కుమారుడు అంబికా వీక్షిత్ ప్రచారం చేశారు. మండలంలోని పసులూరు గ్రామంలో మాజీ సర్పంచ్‌తో సహా 50 కుటుంబాలు రామలింగారెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరాయి. కార్యక్రమంలో కన్వీనర్ అశోక్, టీడీపీ నేతలు ఎస్ నారా యణస్వామి, లక్ష్మీనారాయణ,కేశన్న, పొడరాళ్ల రవీంద్రా,మల్లిఖార్జునరెడ్డి, ఓబులపతి పాల్గొన్నారు.

గార్లదిన్నె : గార్లదిన్నె, మర్తాడు, కల్లూరు గ్రామాల్లో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టీటీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాలాక్షి, టీడీపీ నాయకులు గేట్ కృష్ణారెడ్డి, ఆవుల కృష్ణయ్య, గుత్తా బాలకృష్ణ, వెంకటేష్, సుబ్బయ్య, ఆవుల శీనా, చల్లా నాగరాజు, గుత్తా హరి, రామకృష్ణ, రామాంజి పాల్గొన్నారు.

శింగనమల: శింగనమల, గోవిందరాయునిపేట, లోలూరు వెస్టునరసాపురం గ్రామాల్లో డేగల కృష్ణమూర్తి వెంకటేశ్ నగముని సత్తి తదితరులు ప్రచారం నిర్వహించారు.

నార్పల: నార్పలలో చైతన్య, బెల్దారి కాలనీలో టీడీపీ జిల్లా నాయకుడు ఆలం వెంకట నరసా నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రతాప్‌చౌదరి, చంద్రబాబు, ఉషోదయసుధాకర్, పీఎల్ బాలనాగినరేష్, పీఎల్ లక్ష్మీనారాయణ, మంగల పురుషోత్తం, మంగల అనంతయ్య, హరీష్, తలారి మహేష్ పాల్గొన్నారు.

వైసీపీ దుష్ప్రచారం నమ్మకండి: ఐఎంఎం



అవగాహన కల్పిస్తున్న ఐఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు మహబూబ్‌బాషా

అనంతపురం కల్చరల్, మే 8: సీఏఏ నాలుగు శాతం రిజర్వేషన్ బిల్లు ముస్లింలకు వ్యతిరేకమంటూ వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ముస్లింలు ఎవరూ నమ్మరాదని ఐఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు మహబూబ్‌బాషా సూచించారు. బుధవారం సాయంత్రం మున్నానగర్‌లో నగరంలోని వివిధ కాలనీలకు చెందిన ముస్లిం మైనార్టీ మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు ముస్లిం మైనార్టీల ఓట్లు దండుకునేందుకే సీఏఏ చట్టంపై అసత్యపు ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. వారి మాటలను ఎవరూ విశ్వసించొద్దని, ఎలాంటి ప్రలోభాలు, అపోహలకు లొంగొద్దని సూచించారు. ప్రతి ముస్లిం మైనార్టీ ఈ విషయాన్ని గుర్తించేలా ప్రతిఒక్కరూ అవగాహన కల్పించాలని, మన ముస్లిం మైనార్టీల ఓట్లు పక్కకు పోకుండా టీడీపీకే వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఎం మహిళానాయకురాళ్లు హసీనా, యాస్మీన్, రుక్సానా, మౌసీనా, వన్నూర్ బాషా పాల్గొన్నారు.

ముద్రగడవి నీచ రాజకీయాలు

అనంతపురం క్లాక్‌టవర్ : ముద్రగడ పద్మనాభం తన నీచ.. స్వార్థ రాజకీయాలతో తన రాజకీయ జీవితాన్ని తానే సమాధి కట్టుకున్నాడని టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మన్న ఒక ప్రకటనలో విమర్శించారు. తండ్రిని ఎదురించి మాట్లాడడం మంచిది కాదని ముద్రగడ కూతుర్ని సముదాయించిన గొప్ప మనసున్న నేత జనసేనాని అని, అదే పవన్ కళ్యాణ్ ముగ్గురు భార్యల గురించి మాట్లాడడం ముద్రగడ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. జగన్ దగ్గర మెప్పు కోసం ముద్రగడ ఇలా నీచంగా మాట్లాడడంపై బలిజ, కాపులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. ప్రజలను వంచించిన జగన్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో తీర్మానించాం

● కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్


మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మే 8: టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా శాసనసభలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్ సమీపంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకురాలు సరస్వతమ్మ అధ్యక్షత వహించారు. కేశవ్ మాట్లాడుతూ మన తలరాతలను మనమే రాసుకునే రోజు మీ చేతుల్లోనే ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మాదిగలు ఎంతో మంది ప్రాణాలు త్యాగం చేశారన్నారు. మనందరి లక్ష్యం నెరవేరాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ సామాజిక స్పృహకలిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన తన జీవితాన్ని జాతికోసం అంకితం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణపై మాదిగలకు నరేంద్ర మోదీ మాట ఇచ్చారన్నారు. ఎన్డీఏ కూటమి గెలిస్తే రిజర్వేషన్లు అమలయ్యే అవకాశముందన్నారు. ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ మాదిగ మాట్లాడుతూ దళితులకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకులు మధు, హరిగోపాల్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు కదిరిప్ప, మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, రమేష్, చంద్ర, యలప్ప, టీడీపీ నాయకులు చంద్రశేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్‌పై దుష్ప్రచారం: ముస్లింల 4 శాతం రిజర్వేషన్‌పై వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ అన్నారు. పట్టణంలోని తొగట వీర కల్యాణ మండపంలో ముస్లింల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి తన మీద ఉన్న కేసులకు భయపడి, బీజేపీ చేసిన చట్టాలకు వైసీపీ ఎంపీలు మద్దతిచ్చారన్నారు. ముస్లిం 4 శాతం రిజర్వేషన్‌ను కాపాడింది చంద్రబాబేనన్నారు. బీజేపీ ఎన్ఆర్సీని మేనిఫెస్టోలో చేర్చలేదన్నారు. సీఏఏ, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ను వచ్చిన ముస్లింలకు మాత్రమే వర్తింస్తుందన్నారు. కేశవ్ మాట్లాడుతూ ముస్లింల ఆత్మగౌరవాన్ని వైసీపీ నాయకులు కించపరిచారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ముస్లింలపై దాడులు పెరిగాయన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. మైనార్టీ నాయకులు రహంతుల్లా, అల్లాబకష్, బేల్దారి బాషా, రఫీ, ఖాదర్, జెండా సలాం, ఖాజా, తాజుద్దీన్ పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి

బెళుగుప్ప : టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని కూటమి అభ్యర్థులను గెలిపించాలని బుధవారం మండల కేంద్రంలో తెలుగు యువత నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో బ్యాలెట్ నమూనాపై అవగాహన కల్పిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. బాలాజీ, వంశీ, కృష్ణ సాయి, తేజ, వంశీ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.


ముస్లింల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మహమ్మద్ ఇక్బాల్


బెళుగుప్పలో ప్రచారం చేస్తున్న తెలుగు యువత నాయకులు


అమిలినేని సురేంద్రబాబుకు గజమాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు


రోడ్‌షోకు తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు

చేతకాని మాటలు మాట్లాడే వాడే.. డేరాబాబా

● ఉమామహేశ్వర్‌పై అమలినేని ఆగ్రహం

బ్రహ్మసముద్రం, మే 8: చేతకాని మాటలు మాట్లాడేవాడే డేరాబాబా అని వైసీపీ నాయకుడు ఉమామహేశ్వర నాయుడుపై కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు నిప్పులు చెరిగారు. మండలంలోని ఎస్ కోనాపురం గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ముప్పులకుంట, పిల్లలపల్లి, సూగేపల్లి, కోనాపురం, సంతే కొండాపురం, ఎర్రకొండాపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో అమిలినేని ప్రచారం చేశారు. ఆయనకు టీడీపీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పూల వర్షం కురిపించి గజమాలతో ఘన స్వాగతం పలికారు. అమిలినేని మాట్లాడుతూ మనం వుండటానికి మన అవసరం కోసం తాత్కాలిక షెడ్డు వేసుకుంటే దాన్ని డేరా అంటారా? అసలు డేరా నీ దగ్గరే ఉందని ఉమాపై నిప్పులు చెరిగారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన డబ్బులు మిగుల్చుకున్న దానితో నువ్వు వేసుకున్న డేరా అని ప్రజలే చెప్పుకుంటున్నారన్నారు. నువ్వు ఉన్న కాలనీకి ఉమానగర్ అని పెట్టుకున్నావని, అది లింగాయత్‌లకు చెందిన భూమిలో లేఔట్ వేసి రైతులను మోసం చేసి సంపాదించింది కాదా అని ప్రశ్నించారు. సోసైటీలను మోసం చేసిన చరిత్ర మాది కాదన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. నీతి నిజాయితీగా పనిచేసి ప్రజల నుంచి మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకుంటానన్నారు. బీటీపీ కాలువ పూర్తి చేసి సాగు, తాగు నీరు అందిస్తానన్నారు. వైసీపీ మేనిఫెస్టోలో బొమ్మలు తప్ప అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా లేవని, అదే టీడీపీ మేనిఫెస్టోలో ప్రతి వర్గానికి అవసరమైన పథకాలు పొందుపరిచామని, 12 అంశాలతో ఈ ప్రాంత అభివృద్ధికి మేనిఫెస్టో కూడా ఇచ్చామన్నారు. బ్రహ్మసముద్రం మండలానికి తాగు, సాగు నీరు అందించి ప్రజలకు మంచి చేస్తామన్నారు. గ్రామంలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి ఆర్థిక భద్రతతో పాటు భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే విజన్ వున్న నాయకుడు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అందరూ సమష్టిగా కృషి చేసి చంద్రబాబును సీఎంగా గెలిపించుకునేందుకు శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెప్రాంతాలన్నీ అభివృద్ధి లేక అధ్వాన స్థితికి చేరుకున్నాయన్నారు. అభివృద్ధిని ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే దిశగా వుండాలన్నారు. అప్పుడే మన ఊరు మన ప్రాంతం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. 13వ తేదీన ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ రామచంద్రప్ప, సర్పంచ్ కొల్లాపురమ్మ, వనిత, మల్లికార్జున, సందీప్‌కుమార్, మాజీ కన్వీనర్లు, మాజీ సర్పంచ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఓబులేసు, నాగరాజు, నియోజకవర్గ సీనియర్ నాయకులు, బ్రహ్మసముద్రం మండల సీనియర్ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

వైసీపీ పనైపోయింది: జయరాం


గుమ్మనూరు ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

గుంతకల్లు, మే 8: ఎన్నికల్లో వైసీపీ పని అయిపోయిందని, మరో వారంలో ప్యాకప్ తప్పదని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పలువురు వైసీపీ కార్యకర్తలు, నాయకులు జయరాం సమక్షంలో టీడీపీలో చేరారు. దోనిముక్కల మాజీ సర్పంచు తలారి దేవేంద్ర, నల్లదాసరిపల్లి ఉపసర్పంచు బైపల్లి నాగేంద్ర, నెలగొండ నాయకుడు శ్యాంబాబు ఆధ్వర్యంలో పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గుమ్మనూరు నారాయణ స్వామి, పట్టణాధ్యక్షుడు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప పాల్గొన్నారు. గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని 14, 18 వార్డుల్లోనూ, తిమ్మాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గుమ్మనూరు వెంకటేశులు, కేసీ రామాంజనేయులు, మత్రునాయక్, చంద్ర, ప్రకాశ్ రెడ్డి, శివ, సతీశ్ పాల్గొన్నారు.


వన్నేదొడ్డిలో రోడ్‌షో నిర్వహిస్తున్న గుమ్మనూరు జయరాం

గుత్తి: తనకు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గుమ్మనూరు జయరాం ఓటర్లను అభ్యర్థించారు. గుత్తి మండలంలోని వన్నేదొడ్డి, కరిడికొండ గ్రామాల్లో రాత్రిదాకా ఆయన ప్రచారం చేశారు. రాత్రి 9 గంటలకు గుత్తి పట్టణంలో ఏర్పాటుచేసిన రజక, బలిజ సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని తనకు ఎన్నికల్లో మద్దతివ్వాలని అభ్యర్థించారు. టీడీపీ నాయకుడు కేసీ హరి, జనసేన జిల్లా కార్యదర్శి మణికంఠ, బీజేపీ నాయకులు బండి సత్య, కప్పటాల సురేష్, చిరంజీవి పాల్గొన్నారు. అలాగే గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌లో జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన రైల్వే కార్మికులు, ఉద్యోగులను జయరాంను గెలపించాలని అభ్యర్థించారు. అదే విధంగా గుత్తి ఆర్ఎస్‌లోని 3వ వార్డులో భారీ ఎత్తున ప్రచారం చేపట్టారు. ఎంగన్నపల్లి సర్పంచు భరత్, న్యాయవాది సోమశేఖర్, టౌన్‌బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్‌జిలాన్, వీరన్న, కొన కొండ్లసూరి, అబ్దుల్‌వహబ్, రాము, వెంకటేష్, శ్రీకాంత్‌చౌదరి, ఎంకే చౌదరి, చిరంజీవి పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన 200 కుటుంబాలతో కలిసి వైసీపీ నాయకుడు శ్రీనివాసులు బుధవారం టీడీపీ గూటికి చేరారు. పట్టణంలోని పామిడమ్మ దేవాలయం నుంచి టీడీపీ కార్యాలయం వరకూ ర్యాలీగా వచ్చి గుమ్మనూరు ఈశ్వర్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్‌చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్‌పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, రమేష్, తలారి నాగరాజు పాల్గొన్నారు.


గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌లో ప్రచారం చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

రెండు పంటలకు నీరందిస్తాం: కాలవ


రోడ్‌షోలో మాట్లాడుతున్న కాలవ


రోడ్‌షోకు తరలివచ్చిన జనం

బొమ్మనహాళ్/కణేకల్లు, మే 8: టీడీపీ అధికారంలోకి రాగానే ఉంతకల్లు రిజర్వాయర్‌ను పదేళ్లలో నిర్మించి రైతులకు రెండు పంటలకు నీరందిస్తామని కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. బుధవారం బొమ్మనహాళ్ మండలంలోని హోసళ్లి, వన్నళ్లి, దర్గాహోన్నూరు, గోవిందవాడ, సింగానహళ్లి, గోనేహాళ్, కణేకల్లు మండలంలోని బెణెకల్లు, ఉడేగోళం, మారెంపల్లి గ్రామాల్లో కాలవ రోడ్‌షో నిర్వహించారు. గ్రామాలలో భారీ స్పందన వచ్చింది. ప్రజలు నీరాజనం పలికారు. బెణెకల్లులో తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిని అందిస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాకపోతే రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రైతుల భూములు కబ్జా చేస్తారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ యాక్ట్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైసీపీ మాజీ ఎంపీటీసీ టీడీపీలోకి చేరిక: దర్గాహోన్నూరు, గోనేహాళ్ గ్రామాల నుంచి క్లస్టర్ కన్వీనర్ కేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీ వాణిజగన్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కేశప్ప ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు సమక్షంలో భారీగా టీడీపీలో చేరారు. వైసీపీ మాజీ ఎంపీటీసీ రమేష్, వార్డు మెంబర్ అడివప్పలతో పాటు 30 కుటుంబాల వారికి కాలవ టీడీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు కొళగానహళ్లి, కళ్లుహోళ గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు చేరారు.

20 కుటుంబాలు చేరిక: గుమ్మఘట్ట మండలం పూలకుంట గ్రామంలో బుధవారం వడ్డే సామాజిక వర్గానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరాయి. కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ ఆధ్వర్యంలో వారు టీడీపీ కండువాలు వేసుకున్నారు. చేరిన వారిలో వడ్డే గంగన్న, రామాంజి ఉన్నారు.

కుటుంబికుల ప్రచారం: కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు సతీమణి బొమ్మనహాళ్ మండలం ఉప్పరహాళ్, గౌనూరు, కూతురు కాలవ గౌతమి కణేకల్లు మండలం హనకనహాళ్ గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


వైసీపీ మాజీ ఎంపీటీసీకి టీడీపీ కండువా వేస్తున్న కాలవ శ్రీనివాసులు

అవ్వా బాగున్నావా.. సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలి..


వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న కిన్నెరశ్రీ

పుట్లూరు, మే 8: అవ్వా బాగున్నావా సైకిల్ గుర్తుకు ఓటువేయాలని కూటమి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ సోదరి బండారు కిన్నెరశ్రీ అభ్యర్థించారు. మండలంలోని కొండుగారికుంట, కుమ్మనమల, చాలవేముల, రంగయనాయనపల్లి, చెర్లోపల్లి, కడవకల్లు గ్రామాల్లో బుధవారం ఆమె ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ టీడీపీ వస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన పోవాలంటే సైకిల్ గుర్తుకు ఓటువేయాలని కోరారు. నాయకులు సుదర్శన్‌నాయుడు, కన్వీనర్ బాలరంగయ్య, కులశేఖర్‌రెడ్డి, రంగినేపల్లి శ్రీనివాసులునాయుడు, జయుడు, రాజేష్, నాగేశ్వరరెడ్డి, గోవర్ధన్‌రాజు, రవిచంద్రనాయుడు, రామానాయుడు, రామాంజి పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు: మండలంలోని రంగమనాయునిపల్లి వైసీపీ నాయకుడు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ జంగం పెద్దిరాజు వైసీపీ విధివిధానాలు నచ్చక బుధవారం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.

సెబ్ అధికారుల హైడ్రామా!

● 21 బాక్సుల మద్యం టీవీఎస్‌లో తేవడం సాధ్యమా?

● వైసీపీ నాయకులను రక్షించేందుకేనా?


21 బాక్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చూపుతున్న సెబ్ అధికారులు

విడపనకల్లు, మే 8: మండల కేంద్రంలోని వీ కొత్తకోట రస్తా వద్ద సెబ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో టాటాఏస్‌లో బుధవారం 48 బాక్సుల కర్ణాటక మద్యం టెట్రాప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఓటర్లకు పంచేందుకు మద్యాన్ని రాష్ట్రానికి తరలిస్తున్నారన్న విషయాన్ని సెబ్ అధికారులకు తెలియడం దాడులు చేసి వాహనాన్ని 48 బస్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు రంగంలోకి దిగి ఎన్నికల సమయంలో ఓటర్లను పంచేందుకు మద్యం తెప్పించుకున్నాము వదిలేయాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో సెబ్ అధికారులు 21 బాక్సులను, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు విలేకరులకు బుధవారం వెల్లడించారు. ఒక్కో బాక్సులో 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు వంద ఉంటాయి. ఇలా 21 బాక్సులను ద్విచక్ర వాహనంలో తీసుకురావడం సాధ్యమైన పని కాదని పలువురు చర్చించుకుంటున్నారు. వైసీపీ నాయకులను రక్షించేందుకు సెబ్ అధికారులు హైడ్రామా నడిపారని మండలంలో జోరుగా చర్చ సాగుతోంది.

రాజీనామా చేసిన వలంటీర్లకు ఎర

యాడికి, మే 8: 'వలంటీర్లూ రాజీనామా చేసి, వైసీపీకి ప్రచారం చేయండి.. మీకు వేతనం ఇస్తాం' అని నెలక్రితం చెప్పిన ఆ పార్టీ నాయకులు అన్నట్లు రాజీనామా చేసిన వలంటీర్లకు ఎరవేశారు. బుధవారం యాడికి, రాయలచెరువులో వలంటీర్లకు రూ.5వేలు పంపిణీ చేశారు. ఐదేళ్లుగా ప్రజల సొమ్ముతో వలంటీర్లుగా పనిచేసిన వారు ఇప్పుడు ఏకంగా ఒక పార్టీ కార్యకర్తల గా పనిచేస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజీనామా చేసిన వలంటీర్లను ఎన్నికల ప్రచారానికి వాడుకున్నారు. వలంటీర్లు చెబితేనే వారి పరిధిలోని ఓటర్లు మాట వింటారని, వారిచే ప్రలోభాలకు గురిచేయించారు.

విద్యుదాఘాతంతో టీడీపీ నాయకుడి మృతి


గోపాల్‌రెడ్డి (ఫైల్)

యల్లనూరు, మే 8: మండలంలోని గడ్డంవారిపల్లిలో టీడీపీ నాయకుడు గోపాల్‌రెడ్డి (54) విద్యుత్‌షాక్‌కు గురై బుధవారం ఉదయం మృతిచెందాడు. వివరాల ప్రకారం గోపాల్‌రెడ్డి ఉదయం మోటారు ద్వారా నీటిని వదలడానికి పొలం వద్దకు భార్యతో కలిసి వెళ్లాడు. భార్యకు మోటార్ ఆన్‌చేసి వస్తానని చెప్పి బోరువద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు అక్కడ విద్యుత్‌వైర్లు మీదపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఎంతసేపటికి భర్త రాకపోవడంతో గంగాదేవి మోటారు వద్దకు వెళ్లి చూడగా అప్పటికే మృతిచెందినట్లు ఆమె తెలిపారు. గోపాల్‌రెడ్డికి కుమార్తెతోపాటు కుమారుడు ఉన్నారు. గోపాల్‌రెడ్డి మృతిచెందిన విషయం తెలియగానే టీడీపీ నాయకులతోపాటు బండారు కిన్నెరశ్రీ మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఓబుళాపురంలో రైతు...

కళ్యాణదుర్గంరూరల్, మే 8: రూరల్ మండలంలోని ఓబుళాపురంలో విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు ఓబుళాపురం గ్రామానికి చెందిన రైతు గొల్ల మనోహర్ (32) తన వ్యవసాయ పొలంలో టమోటా పంటకు నీరు వదలడానికి స్విచ్ ఆన్ చేసేందుకు వెళుతున్న క్రమంలో సర్వీస్ వైర్ తగిలి విద్యుత్ షాక్ కొట్టడంతో మృతిచెందాడు. మనోహర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఓటుకు నోటుతో పోలీసుల ప్రలోభాలు

గుంతకల్లు, మే 8: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పోలీసుల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటరు వద్ద ఇద్దరు హోంగార్డులు వైసీపీ జెండాను భుజానకెత్తుకున్నారు. వారు రెండు రోజులుగా ఆర్డీవో కార్యాలయం వద్ద తికానావేసి పరిచయం ఉన్న పోలీసు సిబ్బందిని మాటల్లోకి దింపి ఓటుకు నోటు ఇస్తామంటూ ప్రలోభాలకు గురిచేశారు. రూ.2 వేలు సర్దుతామంటూ ఎరవేశారు. బుధవారం ఉదయం కూడా ఈ హోంగార్డులు వైసీపీకి అంటకాగారు. దీనిపై టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు సమాచారాన్ని చేరవేశారు. దీనిపై జయరాం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

సైకిల్ గుర్తుకు ఓటేయండి: అశ్మిత్‌రెడ్డి


వృద్ధురాలితో మాట్లాడుతున్న జేసీ అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే8: ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని మెయిన్‌బజారు, చిన్నబజారులో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. తమ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తుకు చేసుకొని ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి, నియాజ్‌బాషా, ఖాదర్‌బాషా, రోషన్న, పవన్ కుమార్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, మహమ్మద్ బాషా, ప్రసాద్ పాల్గొన్నారు.

ముస్లింలు ఎప్పటికీ టీడీపీ వైపే: ముస్లింలు ఎప్పటికీ టీడీపీ వైపే ఉంటారని మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. స్థానిక నివాసంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డిలను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలు అందరూ వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అండగా ఉంటారన్నారు.

బీజేపీకి తొత్తుగా మారింది జగనే..

గుంతకల్లు, మే8: ఎటువంటి పొత్తు లేకుండా జగన్ బీజేపీకి తొత్తుగా వ్యవహరించాడని మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ విమర్శించారు. బుధవారం రాత్రి స్థానిక టీడీపీ కార్యాలయంలో ఇక్బాల్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత అమలయ్యేది బీజేపీ మేనిఫెస్టో కాదని, టీడీపీ-జనసేన మేనిఫెస్టో అంశాలేనని పేర్కొన్నారు. ఏపీ పర్యటనలో మోదీ మాట్లాడుతూ ఈ విషయాన్ని సూటిగా ఆమోదించారన్నారు. బీజేపీ చేసిన సీఏఏ చట్టం వల్ల ఏపీలోని ముస్లింలకు వచ్చిన ముప్పేమీ ఉండదని, బీజేపీ మేనిఫెస్టోలో ఎన్ఆర్సీ ప్రసక్తి లేనేలేదన్నారు. గుజరీ మహమ్మద్ ఖాజా, డన్లప్ బాషా, అహ్మద్ బాషా, ఆటో ఖాజా, ఫ్రూట్ మస్తాన్ పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘన కేసులో వివక్ష

● వైసీపీ అభ్యర్థిని మినహాయించి.. ముగ్గురిపై కేసు

రాయదుర్గం, మే 8: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి సమావేశం నిర్వహించిన వ్యవహారంలో పోలీసులు వైసీపీ అభ్యర్థిని తప్పించి.. ఇతరులపై కేసు నమోదు చేశారు. ఈ నెల 5న పట్టణంలోని ఆత్మకూరు వీధిలో నిర్వహించిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. దీనిపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. అనుమతి లేకుండా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దీంతో ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి జావిద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ ఎఫ్ఐఆర్‌లో వైసీపీ పట్టణ అధ్యక్షుడు అరవ శివప్ప, వార్డు ఇన్‌చార్జి నిజాం, ఇస్మాయిల్ పేర్లను మాత్రమే చేర్చారు. ప్రచారంలో కేంద్రబిందువుగా ఉన్న మెట్టు గోవిందరెడ్డి పేరును చేర్చకపోవడం విస్మయం కలిగిస్తోంది. సమావేశాన్ని నిర్వహించడానికి ఆర్థిక వనరులు సమకూర్చి, జనసమీకరణ చేసి, అగ్రవర్ణ నాయకులను వదిలేసి, ముస్లిం మైనార్టీ, చేనేత సామాజికవర్గ నాయకులపై మాత్రమే కేసు నమోదు చేశారని ఆ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అనుమతి లేకుండా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించినందుకు కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు. వీధిలో 200 మందితో సమావేశాన్ని నిర్వహించారని నిర్ధారిస్తూ.. ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐపీసీ 188, 34 సెక్షన్ల కింద ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

ఐదేళ్ల పాలనలో మీరుచేసిన అభివృద్ధి ఎక్కడ?

● పెద్దారెడ్డికి టీడీపీ నాయకుల సవాల్

యాడికి, మే 8: ఐదేళ్ల వైసీపీ పాలనలో యాడికి మండలంలో ఏ అభివృద్ధి పనులు చేశావో చూపించగలవా అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారెడ్డికి టీడీపీ మండల నాయకులు సవాల్ విసిరారు. బుధవారం రాయలచెరువులో ఏర్పాటు చేసిన సమావేశంలో స్పోక్స్‌పర్సన్ కులశేఖర్ నాయుడు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్ మాట్లాడారు. పెద్దారెడ్డి ఐదేళ్ల ఎమ్మెల్యే పదవీ కాలంలో చేసిన అభివృద్ధి పనులు శూన్యమని ఎద్దేవా చేశారు. జేసీ హయాంలో జరిగిన అభివృద్ధిపై మాట్లాడడానికి నీవు అర్హుడు కాదని హితవు పలికారు. ఆయన చేసిన అభివృద్ధి నియోజకవర్గ వ్యాప్తంగా కళ్లకు కట్టినట్లు కనపడుతుంటే వారు ఏమిచేయలేదని నీవు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఈనెల 13న ఎన్నికల్లో ప్రజలు నీకు చరమగీతం పాడతారన్నారు. మాజీ సర్పంచు గోపాల్‌నాయుడు, వెంకటరమణగౌడ్ పాల్గొన్నారు.

గాలివానకు నేలకొరిగిన అరటి పంట

కూడేరు, మే 8: మండలంలో గాలివానకు ఓ అరటితోట నేలకొరిగింది. కూడేరుకు చెందిన బత్తల శివలక్ష్మికి చెందిన ఐదున్నర ఎకరాల తోటలో అరటిపంట సాగు చేశారు. కోత దశలో నున్న సమయంలో మంగళవారం రాత్రి గాలివానకు రావడంతో పంటమొత్తం పడిపోయింది. దీంతో దాదాపు పదిలక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. విషయం తెలుసుకున్న హార్టికల్చర్ అధికారులు తోటను పరిశీలించి జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి పంపినట్లు హెచ్ఓ నెట్టికంఠయ్య తెలిపారు.

విడపనకల్లు: మండలంలోని 33-11కేవీ విద్యుత్ లైన్ హంచనహల్ వద్ద 11 విద్యుత్ స్తంభాలు మంగళవారం రాత్రి ఈదురు గాలులకు నేలకొరిగాయి. కొన్ని విద్యుత్ స్తంభాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు మండలంలో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. బుధవారం విద్యుత్ అధికారులు హంచనహల్ గ్రామం వద్దకు చేరుకుని మరమ్మతులు చేపట్టారు. గురువారం ఉదయానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ సత్యం తెలిపారు.

బెళుగుప్ప: మండలంలో మంగళవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు 32 విద్యుత్ స్తంభాలు, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగినట్లు ట్రాన్స్‌కో ఏఈ గంగాధర తెలిపారు. గుండ్లపల్లి, రమణేపల్లి, నరసాపురం గ్రామాల పరిధిలో గాలులకు పడిపోయాయని, రూ.1.50 లక్షలు వరకు నష్టం వాటిల్లిందన్నారు. మరమ్మతులు చేపట్టి విద్యుత్ సమస్య పరిష్కరించామన్నారు.


కూడేరులో నేలకొరిగిన అరటిపంటను చూపుతున్న మహిళా రైతు శివలక్ష్మి